



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 128 | ది. 19-7-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 128 | Date : 19-7-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


# 2034 వరకు ఈ పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రి: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 18 (వార్తాప్రభ) :** ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారనీ ముఖ్యమంత్రి అన్నారు. పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని, కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలనీ రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "మరో పదేళ్లు ఈ పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటా డనీ,తెలంగాణలో ఈరోజు అందరూ బాగుపడుతుంటే ఇక మమ్మల్ని ఎవరు అడుగుతారని కేసీఆర్ దుఃఖపడుతున్నాడనీ, కానీ కేసీఆర్ శాపగ్రస్తుడు అన్నారు. నీ దుఃఖం పదేళ్ల వరకు అలాగే ఉంటుంది. ఆ దుఃఖం పెరిగి పెద్దదై.. భూతమై నిన్ను కబలిస్తుంది తప్ప నీకు విముక్తి లేదు కేసీఆర్, నీ కళ్ల ముందే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. ఆ బాధ్యత మేం తీసుకుంటాం" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకొని ఎంపీగా గెలిపిస్తే, ఆయన ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు. వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పదేళ్ల హయాంలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయకుండా, ఇప్పుడు ఈ ప్రాంతాన్ని చూస్తే దుఃఖం వస్తోందని కేసీఆర్ అనడం విడ్డూరమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పాలమూరు పచ్చగా మారుతుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తోందని చురక అంటించారు. పాలమూరు అంటే కేసీఆర్‌కు చిన్నచూపు అని, అయినప్పటికీ ఆయనకు మద్దతిస్తున్న ఈ జిల్లా నేతలు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. జిల్లాకు చెందిన వివిధ ప్రాజెక్టులను పక్కన పెట్టారని ఆరోపించారు. కానీ ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసం మాత్రం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. అది కూడా 2019లో కడితే 2023లో కూలిపోయిందని విమర్శించారు. 1994 నుంచి పదేళ్లు తెలుగుదేశం అధికారంలో ఉందని, 2004 నుంచి పదేళ్లు కాంగ్రెస్, 2014 నుంచి 2023 డిసెంబరు వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. అయితే, 2034 వరకు పాలమూరు బిడ్డ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటాడని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. దీనిని కేసీఆర్ తన గుండెల మీద రాసుకోవాలని పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టులో మిథున్ రెడ్డికి షాక్

● ఇక జైలు తప్పదా..!?



**న్యూఢిల్లీ, జూలై 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం ఎదురవుతోంది. 'లిక్కర్ స్కామ్' కేసులో కేంద్ర బిందువుగా మారిన రాజంపేట వైసీపీ ఎంపీమిథున్‌రెడ్డి ఇప్పుడు అరెస్టు దశకు చేరుకున్నారు. మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డికి అత్యంత సమీప వ్యక్తిగా భావించే మిథున్, ఈ స్కామ్ లో కీలకంగా వ్యవహరించినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సిట్ సంస్థలు లిక్కర్ స్కామ్‌లో మిథున్ పాత్రను ప్రస్తావిస్తూ పలు ఆధారాలతో ముందుకు వస్తున్నాయి. మనీ రూటింగ్, డబ్బుల లావాదేవీలు, ఢిల్లీ ప్రభుత్వ సంస్థలతో సంబంధాలపై ఇప్పటికే దర్యాప్తు జరుగుతోంది. కేసులో భాగంగా జాతీయస్థాయి సంస్థలు గట్టిగా ఆరా తీస్తుండటంతో మిథున్ రెడ్డి జాగ్రత్తలు తీసుకోవడం మొదలుపెట్టారు. హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించిన ఆయనకు చేదు అనుభవమే ఎదురైంది. ఆ వెంటనే ఆయన తరఫున పెద్ద పెద్ద లాయర్ల బృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కానీ, సుప్రీం కూడా ఈ కేసులో హైకోర్టు తీర్పును సమీక్షించేందుకు సిద్ధంగా లేమని తేల్చేసింది. ఆ సమయంలో మిథున్ తరఫు లాయర్లు వారం రోజుల గడువు కావాలంటూ విజ్ఞప్తి చేసినా, సుప్రీం కోర్టు తిప్పికొట్టింది. దీంతో ఇప్పుడు మిథున్‌ను ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే సిట్ అధికారులు ఆయన కోసం లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇక ఏసీబీ కోర్టులో వారెంట్ కోసం పిటిషన్ వేయడం ద్వారా అరెస్టు మార్గం సిద్ధమవుతోంది. అసలు లిక్కర్ స్కామ్‌లో మిథున్ పాత్ర ఏంటి అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, జగన్ తరఫున సీనియర్ లెవెల్ డీలింగ్స్ అన్నీ మిథున్ చూసేవారని, ముఖ్యంగా డబ్బుల నిర్వహణ, మద్యం రవాణా, ఢిల్లీ లింకులు అన్నీ ఆయనే చక్కబెట్టేవారని తెలిసింది. జగన్‌కు ప్రతి శనివారం లెక్కలు చెప్పేవాడట. ఈ సమాచారం అధికారికంగా బయటికి రాలేదు గానీ, దర్యాప్తు సంస్థలకు అందిన ఆధారాలు మాత్రం ఇదే చెబుతున్నాయి అంటున్నారు. ఇప్పటికే కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంది. సిట్ రెండు మూడు రోజుల్లో ప్రాథమిక చార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. అందులో మిథున్ పేరు ఉండే అవకాశమూ ప్రబలంగా కనిపిస్తోంది. న్యాయపరంగా ప్రయత్నాలు విఫలమవడంతో, ఇప్పుడు మిథున్‌కు జైలు తప్పదని, రాజకీయ వర్గాలు తేల్చేశాయి. ఆయన్ను ఎక్కడ దొరికినా అరెస్టు చేయడం ఖాయమని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇక 'లిక్కర్ స్కామ్' నాయకులకు ఇది గట్టిపాఠం కావొచ్చని పలు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మిథున్ అరెస్ట్‌తో జగన్‌ను టార్గెట్ చేసే ప్రయత్నాలు మరింత వేగవంతం కావచ్చన్నదే విశ్లేషకుల అభిప్రాయం.

# రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్: సీఎం చంద్రబాబు

- అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్
- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వెల్లడి
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలని పిలుపు




**విజయవాడ, జూలై 18 (వార్తాప్రభ) :** హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టా లని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రో జన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్య మంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..."గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్... గేమ్ ఛేంజర్..** ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.


**గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు..** ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్స్‌ఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం– ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్ధ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు, సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది: సీపీఐ నారాయణ

**హైదరాబాద్, జూలై 18 (వార్తాప్రభ) :** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నదుల్లో రెండు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయిందని... ఇప్పుడు తెలంగాణలో ఎలాంటి సెంటిమెంట్లు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని... నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ చెప్పారు. పొట్టివాడు గట్టివాడు అని కితాబునిచ్చారు. తెలంగాణకు రేవంత్ ఎలాంటి అన్యాయం చేయలేదని అన్నారు. రేవంత్ ను విమర్శిస్తూ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని చెప్పారు. నీళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం... తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వంటిదేనని అన్నారు.

# టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

43 ఏళ్ల ప్రస్థానానికి తెర..!



**విజయనగరం,జూలై 18 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు శుక్రవారం ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు కూడా పంపించారు. ఈ మేరకు తన రాజీనామాను ఆమోదించాలని ఈ లేఖల్లో అశోక్ గజపతిరాజు పార్టీ అధిష్టానాన్ని కోరారు. తాజాగా గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజును కేంద్రం నియమించింది. దీంతో ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అశోక్ తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు. గోవా గవర్నర్ గా రాజకీయాలకు అతీతంగా పని చేయాల్సి ఉన్నందున తెలుగు దేశం పార్టీతో తన సుదీర్ఘ అనుబంధాన్ని ఆయన తెగతెంపులు చేసుకున్నారు. తెలుగు దేశం పార్టీతో పాటు పార్టీ పొలిట్ బ్యూరోకు కూడా రాజీనామా చేస్తున్నట్లు అశోక్ గజపతిరాజు అధినేత చంద్రబాబుకు పంపిన లేఖలో పేర్కొన్నారు. పార్టీ పొలిట్ బ్యూరోలో పని చేసేందుకు తనకు అవకాశం కల్పించినందుకు, తద్వారా పార్టీతో పాటు ప్రజలు, దేశానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించినందుకు చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ లేఖ కాపీని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి కూడా ఆయన పంపారు. 1982లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించినప్పుడు విజయనగరం రాజుగా ఉన్న అశోక్ గజపతిరాజు పార్టీలో చేరారు. అప్పటి నుంచి వరుసగా 43 ఏళ్ల పాటు ఆయన టీడీపీలోనే కొనసాగారు. అలాగే మధ్యలో 2004లో మినహా వరుసగా విజయనగరం ఎమ్మెల్యే, ఎంపీగా గెలుస్తూ వచ్చారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా కొనసాగారు. విలువలతో కూడిన, మర్యాదపూర్వక రాజకీయాలు చేస్తూ వచ్చిన అశోక్ గజపతిరాజు పదవుల కోసం కూడా ఏనాడూ లాబీయింగ్ చేసింది లేదు. ఆయన్నే పదవులు వెతుక్కుంటూ వచ్చాయి. చివరికి గోవా ప్రథమ పౌరుడిగా (గవర్నర్) పదవి ఆయనకు దక్కింది.


# జగన్ విషం చిమ్ముతున్నారు -మంత్రి పార్ధసారథి




**విజయవాడ, జూలై 18 (వార్తాప్రభ) :** తమిళనాడులో రాజకీయ పార్టీలు రాజకీయంగా విభేదించినా... రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాయని ఏపీ మంత్రి పార్ధసారథి అన్నారు. ఏపీలో మాత్రం స్వార్ధపూరిత ప్రతిపక్షం ఉందని మండిపడ్డారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో జరిగిన తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చేందుకు కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. అబద్ధాలే పునాదిగా పబ్బం గడుపుకునేందుకు జగన్ యత్నిస్తున్నారని పార్ధసారథి విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వంలో పోలవరం 70 శాతం పూర్తయినప్పటికీ... జగన్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయిందని అన్నారు. జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాధ్యత గల రాజకీయ నాయకుడిగా జగన్ వ్యవహరించాలని హితవు పలికారు.

# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయండి

- రాష్ట్ర ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపండి
- టీడీపీపీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పార్లమెంట్‌కు హాజరు, చర్చల్లో పాల్గొనడంలో ఎంపీల పనితీరుపై ప్రశంసలు



**అమరావతి, జూలై 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేష్, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 'పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మన ఎంపీల పనితీరు బాగుంది..** 'పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్ధవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్ధించాలి' అని సీఎం సూచించారు.

**రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి..** 'ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి, రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే నరేగాకు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను.

**ప్రజలతో మరింత మమేకమవ్వండి..** 'రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు, పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పని చేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడు సార్లు రాష్ట్రానికి వచ్చారు. యోగాంధ్ర వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయ స్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

## డీఎస్సీ - 2003 ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చేయాలి



**కాకినాడ,జూలై 18 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో సిపిఎస్ అమల్లోకి రాక ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 2003 ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లో డిఆర్వోకి ఎస్ వెంకటరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్ కేఎస్ఎస్ జయరామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 67 ఉత్తర్వులను దేశవ్యాప్తంగా ఇప్పటికే 16 రాష్ట్రాలలో అమలు చేశారని మన రాష్ట్రంలో అమలుకు నోచుకోక పోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆ ఉత్తర్వులను అమల చేసి ఎవరైతే సీపీఎస్ విధానం అమలు కంటే ముందుగా నియమితులైన 11,000 మందికి న్యాయం చెయ్యలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనకు రాష్ట్రంలో అన్ని జెఎసిల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు మద్దతు నిచ్చి పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నగేష్, ఏపీయూఎస్ జిల్లా అధ్యక్షులు చలపతి, ఎపిటిఎఫ్, పిఆర్టియూ సంఘ నాయకులు, డీఎస్సి 2003 ఫోరం కన్వీనర్లు టి జయకృష్ణారెడ్డి, వి శ్రీనివాసుల రెడ్డి, ఓ పెద్ది రాజు, సిహెచ్ లక్ష్మి పెద్ద సంఖ్యలో డీఎస్సి-2003. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలు సహకరించాలి మున్సిపల్ కమిషనర్ మనోజ



**తిరువూరు,జూలై 18 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపల్ కార్మికులు సమ్మె కారణంగా ముఖ్యంగా ఆడపడుచులు విజ్ఞప్తి ఇంటిలో వాడి మిగిలిపోయిన వ్యర్థమైన చెత్తను ఇళ్ల మధ్యలో రోడ్లపై వేయకుండా మున్సిపాలిటీ వాహనం వచ్చినప్పుడు అందించండి మరియు రైతు బజార్ పెద్ద కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు పాడైపోయిన కూరగాయలు రోడ్లపై వెయ్యరాదు మున్సిపాలిటీ సిబ్బంది వచ్చినప్పుడు వారికి ఇవ్వండి వ్యర్థమైన చెత్తను రోడ్లపై వెయ్యకుండా మనమే శ్రద్ధ వహించాలి మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్నారు కనుక ప్రజలు తప్పకుండా సహకరించగలరని మనవి తిరువూరు మున్సిపల్ కమిషనర్ మనోజ

## డాక్టరు కళ్యాణ్ చక్రవర్తికి ఆత్మీయ సత్కారం



**కాకినాడ,జూలై 18 (వార్తాప్రభ) :** రాంకోసా హాలులో ఈ సంవత్సరం రోటరీ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన డా వై.కళ్యాణ్ చక్రవర్తిని కాకినాడ లోని ప్రముఖ వైద్యులందరూ ఆయన ను ఘనంగా సన్మానించారు.కాకినాడ ఐ ఎమ్ ఎ కార్యదర్శి డా.చిట్ల కిరణ్ మాట్లాడుతూ "మ డా కళ్యాణ్ చక్రవర్తి రంగరాయ వైద్య కళాశాలలో విద్యనభ్యసించి,అనస్థీషియాలో పోస్టు గ్రాడ్యుయేషన్ లో పట్టా పొంది,ఐ ఎమ్ ఎ లో ఎన్నో పదవులను సమర్ధవంతంగా నిర్వహించి,నేడు మన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు.మా లాంటి అనేక మంది వైద్యులకు ఆయనొక దిక్సూచి లాంటి వారని అన్నారు. ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ మన కాకినాడ నగరంలో గత మూడు దశాబ్దాలుగా వైద్య రంగంలో ప్రజలకు ఎంతో విలువైన సేవలందిస్తూ,అటు ట్రస్టు ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు ఇటు రోటరీ ద్వారా సమాజసేవలందిస్తూ నేడు రోటరీ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన రాబోవు రోజులలో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.వేంకటాచలం,డా. ఆదిత్య,డా.కాశీ,డా. నర్సింగ్, డా.సిరంగు దొరబాబు,డా.ఫణి,డా. మాతా శ్రీనివాస్, డా. చల్లారావు, డా. పుల్లా ప్రసాద్, పాల్గొన్నారు.

## మానవతా సంస్థ వితరణతో మహిళకు కృత్రిమ కాలు అమరిక.



**గన్నవరం, జూలై 18 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ-గన్నవరం యూనిట్ ఆర్థిక సహకారముతో గన్నవరం కు చెందిన కొనకళ్ళ రామతులసి కి కృత్రిమ కాలు అందచేసినట్లు హీల్ సంస్థ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు. మండలం లోని, తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ మరియు గన్నవరం మానవతా యూనిట్ అధ్యక్షులు వీసం ప్రసాదరావు చేతుల మీదుగా కృత్రిమ కాలును అందచేశారు. ఈ కార్యక్రమం లో మానవతా - గన్నవరం యూనిట్ చైర్మన్ మడుపల్లి బాలకృష్ణ మూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద రావు, కార్యదర్శి వడ్లమన్నాటి వెంకటకృష్ణ మోహన్, సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

# కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగస్వాములుకండి

● యువ ఓటర్ల నమోదును ప్రోత్సహించండి.. ● బీఎల్వో శిక్షణ తరగతులను పూర్తిచేశాం

● డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం



**విజయవాడ,జూలై 18 (వార్తాప్రభ) :** ఎలాంటి తప్పులు లేని కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని, అర్హులైన యువ ఓటర్లు ఓటు హక్కు కోసం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కలెక్టరేట్లోని శ్రీ పీవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2026, జనవరి 1 రిఫరెన్స్ తేదీగా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం ఆదేశాలు జారీఅయినందున దీనికి సంబంధించి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎల్వోలకు నియోజకవర్గ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించామని, ఇవి విజయవంతంగా ముగిశాయని తెలిపారు. రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని, గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. వీటిలో 1,200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవి 295 ఉన్నాయని.. ఈ అంశాలను మరోసారి పరిశీలించి, అనంతరం హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు వివరించారు. మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను బీఎల్వోకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి దరఖాస్తుల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించి ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించారు. దరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు. సమావేశంలో ఎన్నికల సెల్ డిప్యూటీ తహసీల్దార్ ఏఎస్ఆర్ గోపాలరెడ్డి, ఏడుపాటి రామయ్య (టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపీ), పి.డేనియల్ (బీఎస్పీ), డీవీ కృష్ణ (సీపీఐ-ఎం), జి.సురేష్ (ఐఎన్సీ), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్సీపీ) పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి అరాచకం హింస మీద దృష్టి సారిస్తే చంద్రబాబు అభివృద్ధి పైన దృష్టి సారిస్తున్నారు - ఎమ్మెల్యే కొలకపూడి




**తిరువూరు,జూలై 18 (వార్తాప్రభ) :** ప్రతిపక్ష హోదా లేని జగన్ అప్పుడప్పుడు బయటకు వచ్చి అభివృద్ధిని కాకుండా అరాచకాన్ని చూపిస్తున్నాడు... ఎమ్మెల్యే కొలికపూడి జగన్మోహన్ రెడ్డి అరాచకం హింస మీద దృష్టి సారిస్తే చంద్రబాబు అభివృద్ధి పైన దృష్టి సారిస్తున్నారు ఎమ్మెల్యే కొలికపూడి జగన్మోహన్ రెడ్డి ఈ మధ్యకాలంలో యువతను తప్పుదారి పట్టించే విధంగా కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా ప్రెస్మీట్ల సాగుతున్నాయి ఏ అంశాలైతే శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తాయి అరాచకాలు సృష్టిస్తాయి విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతున్నారు ఒకవేళ రప్ప రప్ప డైలాగ్ తప్పు అయితే సెన్సార్ వాళ్ళు ఎందుకు ఆపలేదని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు హైదరాబాదులో మత కల్లో హాలు రాయలసీమలో ఫ్యాక్షన్ హత్యలు కోనసీమలో రౌడీలు గుండాలు రాజ్యమేలు వారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత హైదరాబాదులోని మతకల్లోలను తెలంగాణలో జరిగే హింసను రాయలసీమలోని ఫ్యాక్షన్ వ్యక్తులను ఉక్కు పాదంతో అణిచివేశారు దీని మూలంగా 30 సంవత్సరాలు పెట్టుబడులు వచ్చాయి ఈ రాష్ట్రంలో ఒక అంశం మరుగున పడింది కోట్ల మంది యువతకు ఉపయోగపడే విధంగా నిన్న చంద్రబాబు హయాంలో పెట్టుబడుల ప్రోత్సాహక మండలి 8వ సమావేశం జరిగింది ఈ సమావేశం సుమారు 39 వేల500 కోట్ల పెట్టుబడులు మన రాష్ట్రానికి వచ్చారు.దీని మూలంగా 39,800 మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. దీనివల్ల స్థానికంగా ఉండే నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి మన రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కంపెనీలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషికి నిదర్శనం ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత హైదరాబాద్ మీద అనేక చర్చలు జరిగాయి నారా. లోకేష్ చెప్పినట్టు 20 లక్షలు ఉద్యోగాల కల్పన జరగాలి యువతకు ఉపాధి అవకాశాలు కలగాలంటే జగన్మోహన్ రెడ్డి మైండ్ సెట్ మారాలి

# సమాజ సేవలో సేవ్ ది పీపుల్ ట్రస్టు



**అమలాపురం,జూలై 18 (వార్తాప్రభ) :** సేవ్ ది పీపుల్ ట్రస్టు సమాజ శ్రేయస్సును కోరి మానవతా దృక్పథంతో చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా రెవిన్యూ అధికారి బి ఎల్ ఎన్ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్ నందు డిఆర్ఓ రాజకుమారి చేతుల మీదుగా 20 వేలు చెక్కును విద్యార్థి తల్లికి అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్ఓ రాజకుమారి మాట్లా డుతూ ప్రతి ఒక్కరి జీవితంలో పేదరికం చదువుకు అడ్డు కారాదని మానవతా దృక్పథం దాతృ త్వంతో సేవ్ ది పీపుల్ ట్రస్ట్ సమాజంలో ప్రతిభ గల పేద విద్యార్థులను గుర్తించి అంది స్తున్న ఆర్థిక సహాయ సేవలు అభినందనీయమన్నారు. ఏడోవ తరగతి విద్యనుభ్యసిస్తున్న గెద్దాడ భారత్ కుమార్, తొమ్మిదవ తరగతి చదువుతున్న మానస విద్యార్థులకు సేవ్ ది పీపుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.20 వేలు ఫీజు నిమిత్తం చెక్కును అందించడం జరిగిందన్నారు. రాజోలు గౌతమ్ మోడల్ స్కూల్లో చదువుతున్న మానస, భరత్ తల్లీ గంగా భవాని లకు చెక్కులను డిఆర్ఓ చేతుల మీదుగా అందిం చారు. విద్యార్థి తండ్రి కరోనాతో మరణించడంతో కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని ట్రస్టు సభ్యులు గుర్తించి పిల్లలకు చదువు నిమిత్తం ట్రస్టు సహ కారంతో ఆర్థిక సహాయం అందించారన్నారు. సేవ్ ది పీపుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 36 మంది పేద విద్యార్థులను భవిష్యత్తును తీర్చిదిద్దాలని సంకల్పంతో సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. సమాజ హితాన్ని కోరే ఇలాంటి స్వచ్ఛంద సంస్థలకు సమాజంలో మరింతగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో పేద పిల్లల భవితకు తోడ్పాటునందించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం సేవ్ ది పీపుల్ ట్రస్టు అధ్యక్షుడు సుంకర సుధీర్ మాట్లాడుతూ విద్యార్థుల పేద కుటుంబాల ఆర్థిక పరిస్థి తులను క్షేత్ర స్థాయిలో అధ్యయనం తర్వాత సంస్థ సేవా దృక్పథంతో రూ.20 వేల చెక్కును పాఠశాల ఫీజు నిమిత్తం అందిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మానస సుప్రియ,నవ్య,నాగ దుర్గా,రాజు పాల్గొన్నారు.

# మది గుడిలో పూజలు చంద్రన్న దేవుడుకే



**విస్సన్నపేట,జూలై 18 (వార్తాప్రభ) :** ఏపీ కూటమి ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 30 తో నిలువ నీడలేని పేద కుటుంబాలు వారి గుండెలలో ఏపీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఫోటోతో పూజలు చేసేందుకు సంసిద్ధమయ్యారు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు సర్వత్రా వినిపిస్తుంది. భూమి కొనుక్కునే శక్తి లేక డొంక పోరంబోకు భూములను ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలు చేసుకున్న పేదలకు మూడు సెంట్లు వరకు ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల చేతుల మీదుగా ప్రభుత్వం పట్టాలిచ్చేందుకు ఆగస్టు 15వ తేదీ వేదిక చేయటంతో పేదల కుటుంబాలలో అసలైన స్వతంత్రం తమకు వచ్చిందని సంబరాలు జరుపుకుంటున్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం వస్తుందో ఎవరు ముఖ్యమంత్రి అవుతారో ఎవరి ఆలోచనలు ఎలా ఉంటాయో ఎవరు వచ్చి తమను ఇల్లు కూలుస్తారో ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితులలో ఉన్న తమకు కుటుంబానికి పెద్దన్న పాత్రలో చంద్రన్న జీవో నెంబర్ 30 ద్వారా ప్రభుత్వ పరంగా పట్టాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపటంతో మా ఇంటి మా దేవుడు చంద్రఅన్నే అని తెలుగింటి ఆడపడుచులు హారతులు ఇస్తున్నారు. ఇప్పటివరకు ఒక లెక్క నేటి నుండి వేరే లెక్క అని అంటున్నారు. నిలువ నీడ కల్పించిన చంద్రన్నకు టిడిపి పార్టీకి ఆజన్మాంతం అండగా ఉంటాం అంటున్నారు. చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసే కార్యక్రమాలకు కూడా రంగం సిద్ధం చేస్తున్నట్లు కొర్లమండ సీనియర్ టిడిపి నాయకులు ఎన్ఎస్ టీవీ ప్రసాదరావు నెక్కలపు శ్రీనివాసరావు తెలియజేశారు.

# మున్సిపల్ కమిషనర్ వేధింపులు తాళలేక శానిటరీ మేస్త్రి, అతని భార్య ఆత్మహత్యాయత్నం

**-తమను పురుగుల కంటే హీనంగా మున్సిపల్ కమిషనర్ చూస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు.**



**నూజివీడు,జూలై 18 (వార్తాప్రభ) :** నూజివీడు మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి పారిశుధ్య కార్మికులపై వేధింపులకు పాల్పడటంతో శానిటరీ మేస్త్రి దళాయి కొండలరావు, అతని భార్య పైడమ్మ శుక్రవారం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు వారిని నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చకాలంలో వైద్యులు వారికి చికిత్స అందించడంతో వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. అయితే బాధితులు మాత్రం మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... నూజివీడు మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకట రామిరెడ్డి గత కొద్దిరోజులుగా పారిశుధ్య కార్మికులపై అకారణంగా ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు కారణం లేకుండానే అసభ్య పదజాలంతో దూషిస్తున్నట్లు బాధితులు ఆరోపించారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు సెలవుపై వెళ్లడంతో గత వారం రోజులుగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి పారిశుధ్య కార్మికులకు అటెండెన్స్ వేసేందుకు, విధులు అప్పగించేందుకు రావడం జరుగుతుంది. ఈ సమయంలో మున్సిపల్ కమిషనర్ అకారణంగా పారిశుధ్య కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు దూషించడం, పురుగులు కంటే హీనంగా చూస్తున్నారని పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. దలాయి కొండలరావు భార్య పైడమ్మ పారిశుధ్య కార్మికురాలుగా మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తుంది. ఆమెకు అనారోగ్య కారణంగా స్టంట్ లు వేయడంతో, మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకుని, ఆమెకు బదులుగా వేరొకరిని విధులకు పంపించడం జరుగుతుంది. శుక్రవారం బదిలీపై వెళుతున్న మహిళ విధులకు హాజరు కాకపోవడంతో ఆగ్రహించిన మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి పైడమ్మ భర్త, శారిటరీ మేస్త్రి దలాయి కొండలరావుపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఇంటికి వెళ్లి పొమ్మని చెప్పడంతో పాటు ఇకపై విధులకు రావద్దంటూ హెచ్చరించినట్లు బాధితులు ఆరోపించారు. గత కొద్ది రోజులుగా మున్సిపల్ కమిషనర్ అకారణంగా తమను వేధింపులకు గురి చేయడంతో, తమ్ముడు విధుల నుండి తొలగిస్తారన్న భయంతో మనస్థాపానికి గురైన దలాయి కొండలరావు దంపతులు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇది గమనించిన వారి కుటుంబ సభ్యులు, స్థానికుల సహకారంతో వారిని నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి తమ్ముడు పురుగులు కంటే హీనంగా చూస్తూ, తమను నీచంగా చూస్తున్నారని పలువురు పారిశుధ్య కార్మికులు ఆరోపించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం పారిశుద్ధ్య కార్మికులకు గౌరవం ఇచ్చి వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని చెప్పడం జరిగిందని, కానీ నూజివీడు లో మాత్రం దానికి విరుద్ధంగా జరగడం సోచనీయమని పారిశుధ్య కార్మికులు వాపోయారు. అకారణంగా పారిశుధ్య కార్మికులను వేధింపులకు గురి చేస్తూ, అసభ్య ప్రతిజాలంతో దూషిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఫ్రైడే డ్రై డే ర్యాలీ కార్యక్రమంలో మండల అధికారులు



**విస్సన్నపేట,జూలై 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల అధికారులు ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ మెడికల్ ఆఫీసర్ ఎం సుహాసిని ముఖ్య అతిథిగా పాల్గొనగా మండల అభివృద్ధి అధికారి చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి, మండల వైద్యాధికారి శ్రీనివాసరావు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపైన వంటావార్పు కార్యక్రమం



**తిరువూరు,జూలై 18 (వార్తాప్రభ) :** తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె ఆరో రోజు సందర్భంగా రోడ్డుపైన మున్సిపల్ కార్మికులందరూ కలిసి వంటావార్పు చేపట్టారు ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ప్రభుత్వం చెల్లించాలి రిటైర్డ్ బెనిఫిట్స్ జీవో ఇవ్వాలి మున్సిపల్ లో పనిచేస్తున్న డ్రైవర్లకు జీతాలు పెంచి ఇవ్వకుండా కార్మికుల జీతం ఇస్తున్నారు జీవో నెంబర్ 36 ను అమలు చేయాలి ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**మైలవరం,జూలై 18 (వార్తాప్రభ) :** స్థానిక వేములూరి వెంకటరత్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బోటనీ (వృక్ష శాస్త్రము) సబ్జెక్టు బోధించుటకు గెస్ట్ లెక్చరర్ (అతిథి అధ్యాపక) పోస్టుకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సొంగా సరళకుమారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు కనీసం 50శాతం మార్కులతో M.Sc(Botany) మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, అర్హతలతో కూడిన దరఖాస్తులను ది.21-07-2025 సాయంత్రం 5గంటల లోగా కళాశాల ఆఫీసు నందు సమర్పించాలని ఆమె కోరారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కారించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్



**కాకినాడ,జూలై 18 (వార్తాప్రభ) :** జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే నిమిత్తం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారులు జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్ హాజరై వివిధ శాఖల ఉద్యోగుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే నిమిత్తం నిర్వహించిన గ్రీవెన్స్ కు 26 దరఖాస్తు అందయాన్నారు.ఈ వినతుల పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతినెల మూడవ శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లా కలెక్టరు కార్యాలయంలోని వివేకనంద సమావేశం మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డమణుగు లోయలో అన్ సర్వడ్ ఏరియాలను పరిశీలించిన ఆర్డీవో కావూరి చైతన్య





**జి.కొండూరు,జూలై 18 (వార్తాప్రభ) :** మండలంలోని గడ్డమణుగు గ్రామ శివారు లోయ, కడింపోతవరం గ్రామంలో అన్ సర్వడ్ ఏరియాలను విజయవాడ రెవిన్యూ డివిజనల్ అధికారి(ఆర్డివో) కావూరి చైతన్య శుక్రవారం సాయంత్రం పరిశీలిం చారు.సర్వే నంబర్ 43 మరియు 26/2 అన్ సర్వడ్ బ్లాక్ భూములను పరిశీలించారు.అనంతరం కొన్ని క్వారీల లైసెన్స్ లకు సంబందించిన డాక్యుమెంట్స్ తనిఖీ చేశారు.అలాగే ఆర్ ఎస్ ఆర్, భూముల క్లాసిఫికేషన్ వెరిఫికేషన్ చేశారు. క్వారీల పర్మిషన్స్ చైతన్యాలపై సబ్ కలెక్టర్ చైతన్య ఆరా తీశారు. క్వారీల లీజ్ దారులతో మాట్లాడారు.ఆర్ డి వొ వెంట స్థానిక తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, మండల సర్వేయర్ బసవరావు,ఆర్ ఐ వంగూరి మనిందర్ సింగ్,వీఆర్వో సిహెచ్.మోహన్ వీఆర్వో కృపా నందం,విలేజ్ సర్వేయర్లు రమ్య, నవీన్, వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి వర్షానికే కుంగుతున్న కార్పొరేషన్ రోడ్లు.

**కెఎన్ఆర్ కాలనీ కమాన్ వద్ద నిలిచిన మురుగు వర్షపునీరు.**
**నోబుల్ స్కూల్ నుండి గబ్బిలాల పేటకు వెళ్లే రహదారి జలమయం.**
**మరమ్మత్తులు చేపట్టాలని ప్రజల వేడుకోలు.**



**జవహర్ నగర్, జూలై 18: (వార్తా ప్రభ)** చిన్నపాటి వర్షానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గల్లి రోడ్లు, ప్రధాన రోడ్డు పొంగిపొర్లుతున్నాయి. అసలే వానాకాలం ఆపై గల్లి రోడ్లు ఇరుకు మయం . జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ సమీపంలో ఉన్న నోబుల్ స్కూల్ నుండి గబ్బిలాల పేట కు వెళ్లే ప్రధాన రహదారి కుంగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి సిసి రోడ్డు మొత్తం కృంగిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో పని కోసం వెళ్లే గబ్బిలాలపేట వాసులు తిరిగి సాయంత్రం తమ ఇండ్లకు వచ్చే టైంలో ఈ రహదారి సరిగా లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వీధివీపాల సౌకర్యం సరిగా లేక భయభ్రాంతులకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇక కేఎన్ఆర్ కాలనీ ప్రధాన రహదారికి పక్కనే ఉన్న కాలనీ. వర్షాకాలంలో వర్షం వస్తే కాలనీ మొత్తం జలమయం అవుతుందని కేఎన్ఆర్ కాలనీ ప్రజలు వాపోతున్నారు. కెఎన్ఆర్ కాలనీ కమాన్ ముందర ఉన్న గుంత చిన్నపాటి మురుగు నీటి కొలను ను తలపిస్తుందని కాలనీ ప్రజలు తన బాధను మీడియా ముందు వెళ్ళబోసుకున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని ముఖ్యంగా గబ్బిలాల పేట, కెఎన్ఆర్ కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేరుకే పెద్ద కార్పొరేషన్ అయినా సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతుందనికనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల టైం లో వీధి వీధి నా తిరిగి ఓట్లు అడిగే నాయకులు కనీసం ఈ సమస్యలను చూసి స్పందించే వారే కరువయ్యారని ప్రజలు బాధపడుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రోడ్డు సమస్యను మురుగునీటి సమస్యను శాశ్వతంగా నిర్మూలన అయ్యేటట్టు కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సాగునీటి ఇబ్బందులు తొలగిస్తాం : యార్లగడ్డ

**యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు**



**గన్నవరం : జూలై 18: (వార్తా ప్రభ)** గన్నవరం నియోజవర్గంలో రైతుల సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన యార్లగడ్డ ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించిన ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగునీటి కొరత ఏర్పడిందని దీని నివారణకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కాలువ కింది గ్రామాల్లో సాగునీటి కొరతను తీర్చేందుకు ఏలూరు కాల్వకు గరిష్టంగా నీటిని విడుదల చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో తన సొంత నిధులతో అందించిన మోటార్ల ను ఏర్పాటు చేసుకుని రైతులు సాగునీటి ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గన్నవరం నియోజకవర్గంలో యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని వివరించారు. మల్లవల్లి, వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడల్లో మరో రెండేళ్లలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని ఇవి పూర్తయితే సుమారు 15 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, గూడవల్లి నరసింహారావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ రావు, బొప్పన హరికృష్ణ, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, గన్నవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, ముస్తాబాద్ గ్రామ పిఎసిఎస్ చైర్మన్ మేడేపల్లి రమ, ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోసరాజు సాయిరాం, ముస్తాబాద గ్రామ టిడిపి అధ్యక్షులు కడియాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కురేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చోడవరపు వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పాలడుగు మల్లికార్జునరావు, గొంది నరేంద్ర, బుస్సే నాగప్రసాద్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరచూరి నరేష్, కృష్ణాజిల్లా అంగన్వాడి మరియు డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, కంభంపాటి లక్ష్మి, నెక్కంటి శ్రీదేవి, గ్రామ తెలుగు యువత నాయకులు కలపర్తి అనిల్, బొద్దు ఫణీంద్ర, పోలింగ్ బూత్ ఇన్చార్జీలు చాగర్లమూడి యుగంధర్, బోడా ధర్మారావు, అంటారు పొడేటి శాంత, గుంటూరు ప్రసాదు, మొవ్వ వెంకటేశ్వరరావు, తాటిపాముల నాగయ్య, జల్లెడ శ్రీమన్నారాయణ, వస్త్ర ఇన్చార్జి అన్నే హరికృష్ణ, బండి బాలకృష్ణ, యనమదల సతీష్, అంకం రామారావు, జాస్తి రేణుక, ఇలప్రోలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో ప్రజా పాలన చరిత్ర!!

**● తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి ● రోడ్లు, మౌలిక వసతులు కల్పన ప్రధాన ధ్యేయం ● ప్రజా సేవలో నెవర్ కాంప్రమైజ్ ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)**గత 18 నెలల కాలంగా రామగుండంలో ప్రజా పాలన అన్ని వర్గాలు ఆమోదించే చరిత్రగా పోటీపడి అభివృద్ధిలో సాగుతూ ఉండడం గొప్ప విషయమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని శనివారపు సంత, సింగరేణి స్కూల్ వెళ్ళే రహదారుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...... సింగరేణి సిఎస్ఆర్ 6 కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో అతి తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు రోడ్లు, మౌలిక వసతులు కల్పన ప్రధాన ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సేవలో నెవర్ కాంప్రమైజ్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ కల్పన ధ్యేయంగా విద్యా బోధన!!

**● మెగా జాబ్ మేళాలో 96 మంది సెలెక్ట్ ● రాబోవు రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు ● స్కిల్స్ పెంచడంలో కళాశాల పూర్తి తోడ్పాటు ● గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉద్యోగ కల్పన ధ్యేయంగా విద్యా బోధన కొనసాగిస్తున్నట్లు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో 10 మల్టీ నేషనల్ కంపెనీల సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ యొక్క మెగా జాబ్ మేళాలో సుమారు 200 మంది పాల్గొని 96 మంది ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్నట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు. రాబోవు రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి వీలైనన్ని ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కృషి చేస్తామన్నారు కళాశాల ప్రిన్సిపల్, ప్లేస్మెంట్స్ ఆఫీసర్ డాక్టర్ జి. సుబ్బారావు, టీ.ఎస్.కే.సి. మెంటర్ ఉషారాణి. విద్యార్థుల యొక్క టెక్నికల్, సబ్జెక్ట్ , కమ్యూనికేషన్, ఇంటర్వ్యూ స్కిల్స్ పెంచడంలో కళాశాల లెక్చరర్లు పూర్తిస్థాయి తోడ్పాటు అందిస్తారని సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మురుగు కాలువలే పసికందుల ఉయ్యాల!!

**● మొగ్గలోనే తుంచేయబడుతున్న లోకమే తెలియని పసిగుడ్లు ● నిత్యకృత్యంగా మారుతున్న ఘటనలు, అమ్మతనానికే మాయని మచ్చ ● లింగ నిర్ధారణ, అబార్షన్లతోనే జరుగుతున్న కలిచివేసే దృశ్యాలు? ● ఎటు పోతుంది సమాజం ఏమైతున్నది రక్తసంబంధం, పేగు బంధం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)** మురుగు కాలువలు చెత్త కుప్పలు, కళ్ళు తెరవని పసికందులకు ఉయ్యాలలుగా మారుతున్న ఘటనలు హృదయాలను కలిచి వేస్తున్నాయి. అభం శుభం తెలియని, అసలు లోకమే తెలియని పసికందులను మొగ్గలోనే తుంచేస్తున్నారు. నవమాసాలు మోసి కని నిర్దాక్షిణ్యంగా, కనికరం లేకుండా చెత్తకుప్పలు, మురుగు కాలువలు పాలు చేస్తున్నారు. ఏ తల్లుల కన్న బిడ్డలో ముళ్లపొదల్లో, చెత్త కుప్పలలో , మురికి కాల్వల ప్రక్కన, కుక్కలు, పందులు పీక్కుతింటూ, చీమలకు ఆహారంగా మారుతూ కనిపిస్తున్న సంఘటనలు మనసులను కలచివేస్తున్నాయి. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన తల్లికి చేతులు ఎలా వచ్చాయి అన్న భావనను కలిగిస్తున్నాయి. తాజాగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని మెడికల్ కళాశాల మురుగు కాలువలో శుక్రవారం ఒక పసికందు మృతదేహం కనిపించినది. ప్రత్యక్షంగా, ప్రచార సాధనాల ద్వారా, సోషల్ మీడియా ద్వారా దృశ్యాన్ని తిలకించిన పలువురు వివిధ భిన్నాభిప్రాయాలను అత్యంత బాధాకరంగా పంచుకుంటున్నారు. నిత్యకృత్యంగా మారుతున్న ఘటనలు, అమ్మతనానికే మాయని మచ్చ అని కొందరు, లింగ నిర్ధారణ, అబార్షన్లతోనే జరుగుతున్న కలిచివేసే దృశ్యాలు? అని మరి కొందరు, ఎటు పోతుంది సమాజం ఏమైతున్నది రక్తసంబంధం, పేగు బంధం అని ఇంకొందరు తమ మనసులోని మాటలను బహిర్గతంగా వ్యక్తపరుస్తున్నారు. ఏది ఏమైనా గోదావరిఖని ప్రాంతంలో ఇష్టాను రీతిగా అబార్షన్లు చేయడం, లింగ నిర్ధారణను చేయడం, పసికందులను మొగ్గలోనే తుంచేయడం అందరినీ షాక్ కి గురి చేస్తున్న అంశాలు.

# గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఉద్యమ నాయకురాలు మంజుల

**-ఆ కుటుంబానికి అండగా ఉంటా..! - టీఎన్జీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య సాయం**
**-ఉద్యమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని రైటర్ బస్తి ఏరియాలో పేద కుటుంబానికి చెందిన దళిత, నేతకానీ మహిళా జాడి మంజుల గత కొంత కాలంగా గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మంజుల చిన్న తనం నుండేచాలా చురుకుగా, చదువుల్లో కూడా ముందుఉంటూ పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు. తర్వాత తల్లిదండ్రులను కోల్పోయి, అయినవారు అందరూ ఉన్నా, విద్యార్థి సంఘం పిడిఎస్యు పనిచేసి, పి ఓ డబ్ల్యు మహిళా సంఘం లో పనిచేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకున్నారు. విద్యా సంస్థలో ఏ సమస్యలున్నా, విద్యార్థుల తరఫున గాని తల్లిదండ్రులు తరఫున గాని ఎట్లాంటి ఇబ్బందులు కాకుండా చూసుకున్నటువంటి వ్యక్తిత్వం ఆమెది. విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా మంజుల చాలా సుపరిచితురాలు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలోనే తెలంగాణ ధూమ్ ధామ్, జానపద కళాకారుడు,విద్యార్థి, ఉద్యమ కారులు కొండ జంపన్న ను పెళ్లి చేసుకున్నారు. తర్వాత ప్రస్తుతం కొత్తగూడెంలో భర్త కొండ జంపన్న తో కలిసి ఉంటున్నారు. జంపన్న జర్నలిస్ట్ గా (మనం పత్రిక) కొత్తగూడెం లో పని చేస్తున్నారు.బాబు పుట్టిన తర్వాత ఈ సమస్య ఉత్పన్నమైంది.భర్త జంపన్న,తోబుట్టువులు, కలిసి చేతనైన కాడికి వైద్యం చేయిస్తున్నారు. వైద్య ఖర్చులు, మందులు భారం అవుతుండడంతో స్తోమత లేక ఎదురు చూస్తుండగా నెల క్రితం టీఎన్జీవో అధ్యక్షులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య కు విషయం చెప్పగా వెంటనే స్పందించి హైదరాబాద్ లో ఉన్న మహావీర్ హాస్పిటల్ కు స్వయంగా దగ్గర ఉండి పంపించారు. మీడియా యూనియన్ నాయకులు, మనం పత్రిక బృందం, స్నేహితులు చరవాణి ద్వారా ఆశ్రయించి సాయం కోరగా స్పందించిన వారు పూర్తి వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పి వారి సభ్యులందరి తరఫున వైద్య ఖర్చులు, మందుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని ఫోన్ పే ద్వారా మరియు ప్రత్యక్షంగా అందించారు. సాయం పొందిన మంజుల వారందరికీ కృతజ్ఞతలుతెలిపారు. ప్రస్తుతం మంజుల హైదరాబాద్ లోని మహావీర్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. చికిత్స కోసం, పరీక్షలు, మందుల కోసంవారికి ఆర్థికంగా తోడ్పాటు అందించిన వారు మాట్లాడుతూ తోటిఉద్యమ మిత్రులు, శ్రేయోభిలాషులు, సామాజిక, రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు మానవత్వంతో స్పందించి మహిళ ఉద్యమకారురాలు మంజులని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమకు తోచినంత సాయం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.సాయం చేయదలచిన వారు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ కొండా జంపన్న-మంజుల 9640542368, 9704732305 కి పంపించాలని విజ్ఞప్తి చేశారు

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఆగస్టు 5 నుండి 9 వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ**



**మల్కాజిగిరి :జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి సభ్యులు అన్నారు. శుక్రవారం ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి గురువారం నుంచి శ్రావణ శుద్ధ పౌర్ణమి ఆగస్టు 5 నుండి 9 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 5వ తేదీ మంగళవారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం 5గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్విక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి జరుగుతుంది. 6 వ తేదీ బుధవారం గరుడ హెూమం, 7వ తేదీ గురువారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును%ఎ% 8వ తేదీ శుక్రవారం సుదర్శన హెూమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు. 9వ తేదీ శనివారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , పి గణేష్ ఎం హేమంత్ కుమార్ జి శ్రీధర్, వి రవీందర్ రెడ్డి,వి అగోండ,అనిత, పద్మావతి, రత్నాకర్ రావు,సురేష్ కుమార్ సింగ్ మాజీ చైర్మన్ , రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆలయ మాజీ ధర్మకర్త ఎమ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాము యాదవ్ కు పరామర్శ



**మల్కాజిగిరి :జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఇటీవల కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడిన గౌతమ్ నగర్ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్ ను పరామర్శించారు. ఆషాఢ మాసం బోనాల జాతర చెక్కుల పంపిణీ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ లో రాము యాదవ్ తదితర బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి దిగిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటనను పూర్తి చేసుకుని శుక్రవారం సాయంత్రం హెలికాప్టర్ ద్వారా బేగంపేట విమానాశ్రయం చేరుకున్నారు.ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో కేటీఆర్ తో పాటు గౌతమ్ నగర్ చేరుకుని రాము యాదవ్,ఆయన సతీమణి సునీతలను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి తదితర ప్రముఖులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలి

**ఎన్నికల సన్నాహక ..ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

**కామారెడ్డి,:(వార్తా ప్రభ ప్రతినిధి)** రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ స్థానాల్లో విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని తన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తగ్గి ప్రజలను మోసం చేసిందన్నారు హడావిడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగనాటకానికి తెర లేపారని అన్నారు

# క్వాంటం కంప్యూటింగ్ తో విప్లవాత్మకమైన మార్పులు





విజయవాడ పశ్చిమ, జులై 18:(వార్తా ప్రభ ప్రతినిధి)క్వాంటం కంప్యూటింగ్ వల్ల సంక్లిష్ట గణనాలు, డేటా అనలిసిస్, సైబర్ సెక్యూరిటీ, ఔషధ పరిశోధన, ఆప్టిమైజేషన్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు సంభవించనున్నాయని ప్రముఖ విద్యావేత్త, క్వాంటం కంప్యూటింగ్ పరిశోధకులు జె.సుబ్రహ్మణ్యం అన్నారు. కె.బి.ఎన్. కళాశాల ఐక్యుఏసి విభాగం ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ అంశంపై అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంప్రదాయ కంప్యూటింగ్‌కు భిన్నమైన క్వాంటం భౌతికశాస్త్ర సూత్రాలపై ఆధారపడిన ప్రోత్సాహకరమైన కొత్త సాంకేతికతగా క్వాంటం కంప్యూటింగ్ ను అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా గూగుల్, ఐబిఎం, మైక్రోసాఫ్ట్, డీ-వేవ్ వంటి సంస్థలు ఈ రంగంలో లోతైన పరిశోధనలు నిర్వహిస్తున్నాయని, భారత్?లోనూ ఐఐఎస్ సి, ఐఐటిలు, ఇతర విశ్వవిద్యాలయాలు ఈ పరిశోధనల్లో భాగంగా పనిచేస్తున్నాయని చెప్పారు. క్లాసికల్ కంప్యూటర్లతో సాధ్యం కాని సంక్లిష్ట సమస్యలను క్వాంటం కంప్యూటింగ్ ద్వారా వేగంగా పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. డిగ్రీ స్థాయిలో కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, ఎలక్ట్రానిక్స్ అధ్యయనంలో ఉన్నవారికి క్వాంటం కంప్యూటింగ్ సవాల్‌తో కూడిన ఆసక్తికరమైన పరిశోధనాంశంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ అనుసంధానం కొత్త మార్గాలను సృష్టిస్తోందన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ మీద అవగాహన కలిగి ఉన్న విద్యార్థులకు భవిష్యత్తులో రీసెర్చ్, టెక్నాలజీ రంగాలలో విశేష అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఐక్యుఏసి కో ఆర్డినేటర్ షమీమ్ కార్యక్రమాన్నినిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చేతిరాత పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

### జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడెమీ డైరెక్టర్ వంపు మల్లయ్య కు శాలువాతో సన్మానం





జగద్గిరిగుట్ట జులై 18 (వార్తాప్రభ) : అందమైన చేతిరాత పరీక్షల్లో అధిక మార్కులు సాధించడం, విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచడంతోపాటు క్రమశిక్షణని నేర్పిస్తుందని (జడ్.పి.హెచ్.ఎస్) జగద్గిరిగుట్ట ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు. గత రెండు వారాలుగా జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడెమీ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉచిత ల్యూసిడా చేతిరాత శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం శిక్షణా శిబిరం ముగియడంతో విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చక్కగా ఈ చేతిరాతను నేర్చుకొని రాబోయే వార్షిక పరీక్షల్లో అధిక మార్కులు సాధించి పాఠశాలకు పేరు తెచ్చిపెట్టాలని తెలిపారు. అనంతరం ల్యూసిడా చేతిరాత శిక్షణా శిబిరం నిర్వహించిన జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడెమీ డైరెక్టర్ వంపు మల్లయ్య ను శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. హ్యాండ్ రైటింగ్ శిక్షకుడు మల్లయ్య మాట్లాడుతూ... చేతిరాతను విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవడం తో పాటు క్రమశిక్షణ తో అధ్యయనం చేస్తే అద్భుతాలు సృష్టించ వచ్చని అన్నారు. బహుమతులు గెలిచిన విద్యార్థులకు డిక్షనరీ, జామెట్రీ బాక్స్ , స్కెచ్ పెన్ లను ప్రథమ ,ద్వితీయ, కన్సోలేషన్ ప్రైజ్ లు అందించారు. మొదటి బహుమతి కె.వైష్ణవి, జి.హారిక, ఎన్.శృతి, ద్వితీయ బహుమతి అంజుం, ఆశ,కాజల్, సౌమ్య శ్రావణి లు తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు సిద్ధూ, నరేందర్ రెడ్డి, త్రివేణి , సునంద, శ్రీదేవి, మధులత లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ ఉత్పత్తులను సైతం వదలని సోషల్ మీడియా దుర్మార్గపు పోకడలు

### కృష్ణా మిల్క్ యూనియన్ పై వస్తున్న అసత్య ప్రచారాలను ఖండించిన మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబు




విజయవాడ పశ్చిమ జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)సోషల్ మీడియా దుర్మార్గపు పోకడలు ఈ సారి కృష్ణా మిల్క్ యూనియన్ ఉత్పత్తులు పైకి విషపూరిత ప్రచారానికి తెరపైకి తెచ్చారు. దాంతో ఆ మిల్క్ యూనియన్ ఎమ్ డి కొల్లి ఈశ్వర్ బాబు ఈ ప్రచారం పై స్పందించారు. ఇది పూర్తిగా అసత్య ప్రచారని ఖండించారు.కృష్ణా మిల్క్ యూనియన్ గురించి సోషల్ మీడియా మరియు కొన్ని ఇతర వేదికల ద్వారా ప్రచారమవుతునట్లుగా "విజయ మిల్క్ ప్యాకెట్లపై ఉప ముఖ్యమంత్రి నటిస్తున్న హరి హరి వీర మల్లు పోస్టర్ ప్రచురించబడింది" అనే వార్తలు పూర్తిగా అవాస్తవమైనవి, సత్యదూరం అనే విషయం యూనియన్ స్పష్టంగా తెలియజేస్తుంది. ఫోటో షాప్ ద్వారా చేసిన ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకొని బడతాయని కొల్లి ఈశ్వర్ బాబు తెలిపారు. గత 60 సంవత్సరములుగా వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన పాడి రైతుల సంస్థ పై ఇటువంటి దుష్ప్రచారం చేయడం శోచనీయం అని, విజయ ఉత్పత్తులపై ఎటువంటి ఇతర ప్రచారాలు ఎన్నడూ చేయ లేదు, చేయబోము కూడా అని తెలిపారు. ఈ రకమైన అవాస్తవమైన ప్రచారాలు యూనియన్ పరువుకు భంగం కలిగించే అవకాశమున్నందున, గౌరవప్రదమైన ప్రజలు, మీడియా ప్రతినిధులు, వినియోగదారులు ఈ వార్తలను నమ్మకండి అని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామని కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు తెలిపారు.

## దోమల నివారణకు ఫ్రైడే డ్రైడే



విజయవాడ పశ్చిమ జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి )ఫ్రైడే డ్రైడే ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల విద్యార్థుల హాస్టల్ నందు విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా, ప్రజారోగ్య శాఖ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదరు సదస్సులో నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు మాట్లాడుతూ, విద్యార్థులు హాస్టల్ మరియు పరిసరాలలో దోమల వ్యాప్తి అరికట్టడానికి ఏ విధమైన అవగాహన కలిగి ఉండాలో వివరించారు, సమాచారాన్ని బంధుమిత్రులు సమాజానికి ఉపయోగకరంగా వినియోగించాలని సూచించారు, డాక్టర్ మనోజ్ఞ దోమల జీవిత చక్రము అవి గుడ్డు స్థాయి నుండి పెరిగి ఎలా ఏ విధమైన వ్యాధులను కలిగిస్తాయి, ఆ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమానికి ముందుగా మలేరియా సిబ్బంది పరిసరాలను పరిశీలించి, లార్వా నిరోధక మందులను చల్లారు, అదేవిధంగా ఆశ, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరము విద్యార్థులు ప్రజారోగ్య శాఖ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి ఫ్రైడే డ్రై డే అవగాహన ర్యాలీ నిర్వహించారు, అనంతరము కేటి రోడ్డు నందు మానవహారం ఏర్పాటు చేసి, వైద్యారోగ్య శాఖ సబ్ యూనిట్ అధికారి విద్యార్థులు, సిబ్బందితో కీటక జనిత వ్యాధుల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్, సహాయ వైద్యాధికారి, సానిటరీ మరియు మలేరియా ఇన్స్పెక్టర్లు, స్థానిక మెడికల్ అండ్ హెల్త్ సబ్ యూనిట్ అధికారి, హెల్త్అసిస్టెంట్,ఏఎన్ఎం ఆశాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరిలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



కనిగిరి జూలై 18 వార్తా ప్రభ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పామూరు మండలంలో బర్లి పొగాకు రైతు సమస్యలపై పర్యటించిన బృందం పామూరు మండలంలో కోడిగుంపల రజసాహెబ్ పేట, అయ్యవారిపల్లి, బోడవాడ గ్రామాల్లో రైతులను కలిసి బర్లి పొగాకు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కోడిగుంపల రజ సాయిపేట బోడవాడ అయ్యవారిపల్లి రేణిమడుగు అక్కంపేట గ్రామాలలో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేసినట్లు చెప్పారు రైతులు కోప్పలి నాగేశ్వరరావు పొన్నగంటి రోశయ్య మాట్లాడుతూ మండలంలో సుమారు 1000 క్వింటాళ్లు సుమారు రైతుల వద్ద బర్లీ పొగాకు ఉన్నదని చెప్పారు ప్రస్తుతం జరుగుతున్న పద్ధతిలో కొనుగోలు జరిగితే నెలల తరబడి సమయం పడుతుందని అన్నారు వర్షాలు మొదలవడంతో పొగాకు మండేలు తడిసిపోతున్నాయి రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలో ఒకే కేంద్రం కొనుగోలు ఎల్లంపల్లి కావడంతో రైతులు అమ్ముకోవడానికి తీవ్రవ్యయ ప్రయాసాలకు గురవుతున్నారని అన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ పామూరు మండలం మే కాకుండా కనిగిరి నియోజకవర్గంలో బర్లీ పొగాకు విస్తారంగా సాగు చేశారని ఈ రైతులు పొగాకు అమ్ముకోవడానికి కనిగిరిలో బార్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెట్టుబడులు పెరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. బోడవాడ రైతులు పొగాకు కొనుగోలు కేంద్రం వెళ్లి తిరిగి మళ్ళీ వర్షాలు పడుతున్నాయి . వెంటనే ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా నాయకులు కే మాల్యాద్రి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వైవి నారాయణ మాల కొండయ్య పుల్లయ్య బ్రహ్మయ్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్. ఓ .సీ అందజేత

### కూటమి నేతలతో కలిసి అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, బొమ్మసాని సుబ్బారావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



విజయవాడ పశ్చిమ జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి లను (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 53వ డివిజన్ కొత్తపేటకు కు చెందిన యండూరి సాయి (70) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపుగా 53 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి ఉదయ్ భాస్కర్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం కోసం దరఖాస్తు చేశారు.మంజూరైన రూ 5 లక్షల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ కూటమినేతల తో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. అదేవిధంగా 35 డివిజన్ పెజ్జోని పేటకు చెందిన ఒంటిపల్లి గోపి(35) నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 6 లక్షల ఎల్. ఓ. సీ ను అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు అబ్దుల్ ఖాదర్ , అలుగుండ్ల సుబ్బారెడ్డి, బొల్లేపల్లి కోటేశ్వరరావు, గన్నవరపు శ్రీనివాసరావు , డాక్టర్ సి హనుమంతరావు, బొడ్డు నాగలక్ష్మి , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం



విజయవాడ పశ్చిమ జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)బోన్ మ్యారోతో బాధపడుతున్న రోగికి రూ 50 వేలు ఆర్థిక సాయం.. బోన్ మ్యారోతో తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న మహమ్మద్ ఖాదర్ షఫీ ( 26) కు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం అందించారు.. 41 వ డివిజన్, భవానిపురానికి చెందిన మహమ్మద్ ఖాదర్ షఫీ బోన్ మ్యారోతో బాధపడుతు గత కొద్ది రోజులుగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారు.విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ ఎమ్మెల్యే సుజనా దృష్టికి తెలియజేశారు.. రోగి పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే సుజనా ఎన్.ఆర్. ఐ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించే ఏర్పాట్లు చేశారు.. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ 50 వేలను అందించాలని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను ఆదేశించారు.. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.. సుజనా ఆదేశాలతో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, కూటమి నేతలతో కలిసి బాధితుడి సోదరుడు మెయిన్ కు రూ 50 వేలను అందించారు ..త్వరితగతిన స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం సాయం చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్డీఏ కూటమి నేతలు అలుగుండ్ల సుబ్బారెడ్డి, బొల్లేపల్లి కోటేశ్వరరావు, గన్నవరపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు..

## కళాకారుల సమస్యలు పరిష్కరించాలి



రెడ్డిగూడెం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రదర్శనల బకాయిలు, పెన్షన్లు, గుర్తింపు కార్డులు సహా కళాకారుల సమస్యలు పరిష్కరించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజానాట్యమండలి (పి.ఎన్.ఎం.) ఎన్.టీ.ఆర్. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీరాంపురం గ్రామంలో మండల కళాకారుల సమావేశం సీనియర్ కళాకారుడు వి.వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటూ జనజాగృతే కళల పరమార్థమన్నారు. సమస్యల పరిష్కారం కోసం కళాకారులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి పంబి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కళాకారుల ఐక్యత కోసం పి.ఎన్.ఎం. పాటుబడుతుందన్నారు. తిరువూరు రూరల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.ఏసుపాదం, ఎస్.వెంకటేశ్వర్లు, ఎ.కొండూరు మండల అధ్యక్షుడు చింతరాల విక్టర్, బుర్రకథ కళాకారుల సంక్షేమం సమాఖ్య నాయకులు ముత్తయ్య, భూషణం, సునీత, ఫాదర్ పౌల్ తదితరులు సందేశాలిచ్చారు. పి.ఎన్.ఎం. సహకారంతో ఇటీవల అధికార యంత్రాంగాన్ని కలిసి, చర్చించిన వివరాలను డి.రవికుమార్ సభికులకు తెలియజేశారు .ఎ.నాగేశ్వరరావు అధ్యక్షుడుగా, ఆర్.రామారావు కార్యదర్శిగా, ఇశ్రాయేల్, డేవిడ్, ప్రభాకర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర సమరయోధులు మాజీ శాసనసభ్యులు ఆంధ్రజ్యోతి సర్దార్ మరుపిళ్ళ చిట్టి కి ఘన నివాళులు



విజయవాడ పశ్చిమ జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర జ్యోతి సర్దార్ మరపిళ్ల చిట్టి 54వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రమణయ్య కూల్ డ్రింక్ షాప్ కూడలి వద్ద ఉన్న చిట్టి విగ్రహానికి జన సేన, తెదేపా, బీజేపీ (కూటమి) కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్, బుల్ల విజయ్ కుమార్, కుటమి నాయకులు మైలవరపు దుర్గారావు, అత్తులూరి వెంకటేశ్వరరావు (పెదబాబు), బెవర శ్రీను పాల్గొని దివంగతమరుపిళ్ళ చిట్టి విగ్రహానికి పూలమాలవేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ మాజీ శాసన సభ్యులు చిట్టి ఆశయ సాధన కోసం మేమంతా కృషి చేస్తామని చెప్పి అలాగే వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు చిట్టి అభిమానులు పాల్గొన్నారు.

## 6 వ రోజుకు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



ఇబ్రహీంపట్నం, జూలై 18(వార్తా ప్రభ ప్రతినిధి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంచాలని న్యాయబద్ధంగా చేస్తూన్న 6 వ సమ్మె కొండపల్లి మున్సిపాలిటీ మచ్చర్ పాయింట్ షెడ్డు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపు పై జరుగుతున్న సమస్య పరిష్కరించాలని, కార్మికులు యూనియన్స్ తో చర్చలు జరిపి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ వర్కర్స్ కీ కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని , సంక్షేమ పథకాలు - తల్లి కీ వందనం పథకం మున్సిపల్ వర్కర్స్ కీ అమలు చేయాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంచాలని 6వ రోజు సమ్మె కు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కు మద్దతు చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ 62 సం" కు పెంచాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మేస్త్రి యం వాసు, వర్కర్స్ శ్రీను, అప్పలరాజు, డోమినిక్ రాజు, శివరామకృష్ణ, నోజు, తిరపతిరావు , విజయకుమార్, రవి , రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

**● రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ● కొత్తగూడెంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం ● కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, కోనేరు చిన్ని, పెద్దబాబు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



**రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి.** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

**ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం**..పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లా చారిత్రాత్మకం** దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక అభివృద్ధిలో కమ్యూనిటీ ఆర్గనైజర్ల పాత్ర కీలకం



**విజయవాడ పశ్చిమ జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేలా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారు..ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శుక్రవారం, భవాని పురం ఎన్డీఏ కార్యాలయంలో పశ్చిమలోని కమ్యూనిటీ ఆర్గనైజర్లతో, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎమ్ శ్రీకాంత్ తో సమీక్ష నిర్వహించారు..వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. పశ్చిమ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, డ్వాక్రా గ్రూపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తెలియజేసే బాధ్యత కమ్యూనిటీ ఆర్గనైజర్లు,ఆర్పీలు , సి.ఎల్.ఆర్పీలు, తీసుకోవాలని సూచించారు. బడుగు బలహీన వర్గాలు, చేతివృత్తుల వారు ఎక్కువగా ఉన్న పశ్చిమంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి చర్యలు చేపట్టారని నిరుపేదలకు మెరుగైన విద్య, వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ 4 పథకంలో భాగంగా అట్టడుగున జీవిస్తున్న పేదలను గుర్తించి మార్గదర్శకులకు అప్పజెప్పి బంగారు కుటుంబానికి బాటలు వేసేలా కమ్యూనిటీ ఆర్గనైజర్లు , ఆర్పీలు, సి .ఎల్ ఆర్. పి లు చొరవ తీసుకోవాలన్నారు.ప్రజలందరూ సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి కమ్యూనిటీ ఆర్గనైజర్ల పాత్ర కీలకమైనదని ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, మోహన లక్ష్మీ పాల్గొన్నారు..

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేస్తాం.

**కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనలో తక్షణమే స్పందిస్తా - శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వెల్లడి**



**శేరిలింగంపల్లి,జులై 18 (వార్తాప్రభ)** :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి,అభినదించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ జల వాయు విహార్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది.అదేవిధంగా జల వాయు విహార్ కాలనీ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని,ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.జల వాయు విహార్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని,మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని,కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జల వాయు విహార్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంజనేయ రాజు,సెక్రెటరీ రావు, ట్రెజరర్ రామరాజు,కమిటీ మెంబర్లు వెంకటేశం,మరియు కాలనీ వాసులు కృష్ణం రాజు,రామకృష్ణ రాజు,ప్రభాకర్,కిరణ్ కుమార్ రాజు,గోపి చంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి దేవాలయం అభిరుద్ది కి సహకారం అందించండి



**జగ్గయ్యపేట జులై 18 (వార్తప్రభ )** మండలం లోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క వివిధ అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించవలసిందిగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరు శ్రీనివాస్ ని ఆలయ సహాయ కమిషనర్ నూతక్కి సాంబశివరావు మరియు అర్చకులు శ్రీ రామకృష్ణ చార్యులు శుక్రవారం కలవటం జరిగింది.స్వామి వారి ఆలయ అభివృద్ధి తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా వారిని కోరి ఉన్నారు. అందుకు శ్రీనివాస్ కూడా శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసి ఆలయ అభివృద్ధిలో తమ అసోసియేషన్ తరపున సహకారం అందించగలమని తెలియజేసారు.అనంతరం వారికి స్వామి ప్రసాదం అందజేయటం జరిగింది.

## ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా ముస్తాబవుతున్న షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం..

**ఆలయ ప్రాంగణం శుభ్రం చేసిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ**







**కుత్బుల్లాపూర్ జూలై 18, (వార్తాప్రభ) :** ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేయిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో ఆలయ ప్రాంగణాన్ని చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించారు. అనంతరం ఆలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఆలయాన్ని తీరొక్క రంగులతో ముస్తాబు చేయిస్తూ విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. బోనాలకు పండుగకు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భవాని గురుస్వామి బి. భద్రయ్య, బి.విజయ్, మల్లేష్, పోతారాజు సన్నీ, సందీప్, ఐ డాల్స్ డెక్రెషన్ (బొమ్మలు) సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితో కూడిన సంక్షేమం సాధ్యం

**ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**


**సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**





**ఇబ్రహీంపట్నం, జులై 18(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో విధ్వంసం నుంచి వికాసం దిశగా అడుగులు వేస్తున్నామని, పేద ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సాధిస్తున్నామని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలోని కాజీపేటలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచి ప్రతి నెలా అందజేస్తున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి దీపం 2.0 కింద ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ, పోలీస్ శాఖలో నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నట్లు వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం కేంద్రంతో పాటే రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థికసాయం అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇవి కాక మైలవరం నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తునట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులంతా ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం,జులై 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం పర్యటించారు. స్థానిక నాయకులు ప్రజలతో మమేకమై పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుంటుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.05 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.గుంటుపల్లి గ్రామపంచాయతీకి అప్పటి రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ గారు మంజూరు చేసిన రూ.6.40 లక్షల నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్టర్ను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.గుంటుపల్లి గ్రామంలో అంతిమయాత్ర కోసం దాత చెరుకూరి శంకర్రావు గారు రూ.17 లక్షల విలువైన మహాప్రస్థానం వ్యానును వితరణ గావించారు. దీన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పరిశీలించి, దాతను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దాతలు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు వితరణ



**ఇబ్రహీంపట్నం, జూలై 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విజయవాడ మొగల్రాజపురం ప్రాంతానికి చెందిన ప్రముఖ ఎంజీ ప్లానర్స్ మేనేజర్ ఎన్.అరుణ్ కుమార్ శుక్రవారం స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో – 2 ఎం.వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని భవాని, ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా, మూలపాడు కాంప్లెక్స్ సీఆర్ఎంటీ దొంతమాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ




**ఇబ్రహీంపట్నం,జులై 18(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలలో శుక్రవారం నాడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎన్టీఆర్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్, సభ్యులు.జిల్లా పరిషత్ బాలిఉన్నత పాఠశాల, మోడల్ ప్రైమరీ పాఠశాల( ఎన్.జి) మోడల్ ప్రైమరీ బాలికల పాఠశాల, మోడల్ ప్రైమరీ పాఠశాల (ఆర్ఎస్) ఇబ్రహీంపట్నం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నుండి భోజన నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన పథకానికి, సంబంధించి పలు సూచనలు చేశారు, మధ్యాహ్న భోజన పథకాన్ని రుచికరంగా తయారు చేయాలని, వంట చేసే ప్రదేశం కూడా పరిశుభ్రంగా ఉండాలని, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన, 9 రకాల రిజిస్టర్స్, రైస్, ఎగ్, చిక్కి,స్టాక్ రిజిస్టర్లు ప్రతి పాఠశాలలో కూడా ఉండే విధంగా, చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎండిఎం అసిస్టెంట్ డైరెక్టర్,ఏ.నిర్మల రాణి సూపర్నెంట్, జీవి.రమణ,ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్, పిడుగు ప్రభాకర్ బాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సి అర్ పి బి శైలజ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**అనుమసముద్రరాపేట జూలై 18 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం నిర్మాణం గ్రామంలోని కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ జడ్పీ హైస్కూల్లో పనిచేస్తూ బదిలీ పదోన్నతి పై మరొక పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కంచర్ల శేషయ్య నాయుడు ట్రస్ట్ తరపున యు.అంకయ్య చౌదరి సురేంద్ర ల ఆధ్వర్యంలో పదోన్నతపై వెళ్లిన ఉపాధ్యాయులు దేవకుమార్ శ్రీనివాసులను బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నరేంద్ర, అంయర్ ఖదీర్ మాలినిలను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. అలాగే చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారులు డాక్టర్ జ్యోతి రాణి డాక్టర్ నాగ వినూత లను ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీధర్ నాయుడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వాణి ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేసిన కర్లపాటి



**జగ్గయ్యపేట జులై 18 (వార్తప్రభ)** స్థానిక కాకాని నగర్ లో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (మోడల్ స్కూల్) అభివృద్ధికి 5000 రూపాయల విరాళాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మీ షా, చైర్మన్ డాక్టర్ జి సమరం పిలుపుమేరకు పాఠశాల అభివృద్ధికి పి ఫోర్ లో భాగంగా ఈ విరాళాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఇన్ ఛార్జ్ హెచ్ఎం శివ లత మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనం కోసం విరాళాన్ని అందజేసిన కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ శ్రీదేవి, మెర్సి, బాలబాలికలు పాల్గొన్నారు.

## పేదల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యం : ఎమ్మెల్యే రాము

● గుడివాడ 16, 17 వార్డుల్లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే..



**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పేదల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని 16, 17 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని, ఆత్మీయ పలకరింపుల మధ్య ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు అందచేశారు. పర్యటనలో భాగంగా 17వ వార్డులోని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని స్థానికులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబశివరావు, గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్ కుమార్, ముళ్ళపూడి రమేష్ చౌదరి, కడియాల గణేష్, వేశపోగు ఇమ్మానుయేలు, నెర్సు కాశి, దేవరపల్లి కోటి, ఆదినారాయణ, లోయ విజయ్, అజయ్ రానా, నిరంజన్, వగ్రి నాగరాజు, మానం రమేష్, గుదే రమణ, అల్లాడ శ్రీను, సయ్యద్ జబీన్, ఎండి రఫీ, దొండపాటి మహేష్, తులసి రాణి, మల్లికా బేగం.. 16వ వార్డు టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, కనకారావు, బూసి భాస్కరరావు, ద్రోణాదుల కుమార్, ముక్కు హరి, తమ్మిశెట్టి గోపి, చల్ల బాలాజీ, అనపర్తి హిమగిరి, చల్లా వెంకటేశ్వరమ్మ.. 17వ వార్డు టిడిపి నాయకులు మరీదు రోహిణి కుమార్, మద్దుకూరి ప్రభాకర్, ముక్కుడు ఉమా, మరీదు కరుణ, మెరుగుమాల రంగారావు, శొంఠి రామకృష్ణ, షేక్ బాజీ, షాకీర్, పట్టణ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వ్యర్థాల రీసైక్లింగ్ తో పర్యావరణానికి మేలు : ఎమ్మెల్యే రాము

● మున్సిపల్ డంపింగ్ యార్డులో లేగసి వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే..

**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** లెగసీ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాక, ఆర్థిక వ్యవస్థ మరియు సామాజిక ప్రయోజనాలు కలుగుతాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని పురపాల సంఘ డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో రూ. 3.09 కోట్లతో ఏర్పాటు చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌ను ఎమ్మెల్యే రాము శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కూటమి నేతలతో కలిసి రీసైక్లింగ్ యంత్రాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు అనేక విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గుడివాడ పట్టణ సుందరీకరణ ప్రణాళికలు రూపొందించి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. నేడు ప్రారంభించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు. లెగసీ వ్యర్థాల ప్రాసెసింగ్ ద్వారా, రీసైకిల్ చేయదగిన పదార్థాలను వేరు చేసి, తిరిగి ఉపయోగించవచ్చన్నారు. తద్వారా సహజ వనరుల వినియోగాన్ని తగ్గించడమే కాక, వాయు, నీటి కాలుష్యాలను నియంత్రించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్



మనోహర్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోర్జి సత్యనారాయణ, లోయ శివాజీ, జనసేన నాయకులు కొలుసు రాజా, కూటమి నాయకులు సతీష్, అరసమిల్లి రాజేష్, అంజిరెడ్డి, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ లో గాయత్రి అమ్మవారికి ,సరస్వతి అమ్మవారికి ఆషాడ సారే



**హనుమాన్ జంక్షన్,జూలై 18 (వార్తాప్రభ) :** భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి హనుమాన్ జంక్షన్ మహిళా విభాగం వారిచే మందిరం అవరవణలో ఉన్న గాయత్రి అమ్మవారికి సరస్వతి అమ్మవార్లకు ఆషాడం సారే ఘనంగా సమర్పించడం అయినది. శుక్రవారం ఉదయం 10 గంటలకు వేద పారాయణం అనంతరం ఇందిరానగర్ లోని శ్రీ గణేష్ ఆలయం వద్ద నుండి మేళ తాళములతో అమ్మవారి సారి తీసుకుని ఊరేగింపుగా ఇందిరా నగర్ వీధుల గుండా శ్రీ సత్య సాయి మందిరానికి చేరుకున్నారు. శ్రీ లలితా సహస్రనామ పారాయణం, స్వామి వారి అష్టోత్తరం ,భజన ,మహా ప్రసాదం నివేదన అనంతరం మంగళహారతితో కార్యక్రమం ముగించడమైనది. 40 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెక్కం శ్రీలక్ష్మి, కోసూరి మాధవీ, గొర్రెల భవానీ, తోట సుజాత, నండూరి సుబద్రమ్మ, చలసాని రాధ రాణి, నాగిరెడ్డి విజయ, జనుమకొండ నాగేశ్వరమ్మ, నండూరి అనూష, దేవి, స్వాతి, లక్ష్మీ, నాగమణి, ముల్పూరి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బెక్కం వేంకటేశ్వరరావు, మామిడి రాము, చలమలశెట్టి వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి కృష్ణ, నండూరి వేణు, పువ్వాడ ఫణి, జగన్మోహనరావు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమానికి సహకారం అందించారు.

## గోపాలపురం గ్రామ పరిధిలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

**ఆగిరిపల్లి,జూలై 18 (వార్తాప్రభ) :** నూజివీడు డిఎస్పి ప్రసాద్ ఆదేశాల పై నూజివీడు రూరల్ సిఐ కె రామకృష్ణ,ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ తమ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి మండలం గోపాలపురం గ్రామ పరిధిలో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆగిరిపల్లి ఎస్ఐ సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. "వేగం వద్దు - ప్రాణం ముద్దు" అనే నినాదాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు. విజిబుల్ పోలీసింగ్ సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ లను వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. ఈ విజిబుల్ పోలీసింగ్ మరియు అవగాహన



కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి మరియు నేరాలను నివారించడానికి దోహదం చేస్తుందని ఎస్ఐ శుభ శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని సురక్షితమైనటువంటి ప్రయాణాన్ని చేసి సురక్షితముగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్ఐ గారు వాహనదారులకు తెలియ చేసినారు.

## భారతీయ వస్త్ర వైభవం... ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్పో...

● నగరవాసులను ఆకర్షిస్తున్న వస్త్రాలు ● దేశంలోని వివిధ ప్రాంతాల వస్త్ర సాంప్రదాయం...

● నగరంలో ఆవిష్కృతం... ● ఆదివారంతో ముగియనున్న ఎక్స్పో

**విజయవాడ,జూలై 18 (వార్తాప్రభ) :** భారతీయ సాంప్రదాయ వస్త్రాల వైభవం నగరవాసులను అలరిస్తోంది. బందరు రోడ్డులోని ఏ వన్ కన్వెన్షన్ సెంటర్లో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్పోలో దేశంలోనే వివిధ ప్రాంతాల సంప్రదాయాలను ఇష్టపడే మహిళలకు చక్కని అనుభూతిని కలిగిస్తోంది. 14 రాష్ట్రాల నుంచి హస్త కళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న అత్యద్భుతమైన డిజైన్లతో ఈ ప్రదర్శన చేస్తోంది. భారతదేశంలోని ప్రతి రాష్ట్రానికి వస్త్ర తయారీలో ఒక ప్రత్యేకమైన శైలి ఉంది.



భారతదేశం అనేది హస్తతంత్రం (హ్యాండ్లూమ్) రంగానికి తల్లి వంటి దేశం. మనదేశంలో ప్రతి రాష్ట్రానికీ తనకంటూ ప్రత్యేకమైన కాటన్, సిల్క్ వస్త్ర సంప్రదాయాలు ఉన్నాయి. ఈ వస్త్రాల్లో ప్రతి చుక్క కూడా ఒక కళాఖండమే. వీటి వెనుక ఉన్న శ్రమ, శైలీ, సంస్కృతి మన సంప్రదాయాల సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని ఉపాడ, ధర్మవరం వస్త్రాలకు తెలుగునాట వివాహాల్ని అలంకరించే ఈ శుభ వస్త్రం అనే పేరు ఉంది. మెత్తనైన మట్టిసిల్క్‌తో తయారవుతుంది. మృదువైన గోధుమరంగు ఆధారంగా ప్రకృతి రంగులతో ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. ధర్మవరం సిల్క్ తో మందమైన రేశంతో రూపొందించే ఈ పట్టు చీరలు, పల్లూలో బంగారు జరీ వర్క్‌తో ప్రత్యేకత పొందాయి. ´మిళనాడు కాంచీ పట్టు భారతదేశపు అత్యంత ఖ్యాతిగాంచిన పట్టు చీరల్లో ఒకటి. బంగారు జరీ బోర్డర్లు, దేవతా ఆలయాల ప్రేరణతో రూపొందే బుటా డిజైన్లు దీన్ని అత్యంత విలాసవంతంగా తీర్చిదిద్దుతాయి. కర్ణాటక రాష్ట్రం మైసూర్ సిల్క్ వస్త్రాలకు ఉండే ప్రత్యేకత మహిళా మణులందరికి తెలుసు. మృదువైన తేనెరంగు నేపథ్యంతో, సున్నితమైన నూలుతో తయారయ్యే మైసూర్ సిల్క్ చీరలు చాలా తేలికగా ఉండి, సంప్రదాయ-ఆధునిక రూపాల్లో అందుబాటులో ఉంటాయి. మన పురుగునే ఉన్న మరో తెలుగు రాష్ట్రం తెలంగాణ ప్రాంతంలోని గద్వాల్, పోచంపల్లి వస్త్రాలు కూడా శరీరం కాటన్, పట్టు బోర్డర్ల మేళవింపుతో ఆలయాలలో దేవతలకు సమర్పించే వస్త్రంగా వీటికి ప్రత్యేక స్థానం ఉంది. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు దేశవ్యాప్తంగా మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. డై-అండ్-వీవ్ పద్ధతిలో రంగుల మేళవింపుతో రూపొందే ఈ చీరలు దేశవ్యాప్తంగా పేరుగాంచాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి %-% బాలుచరి, తాంతి సిల్క్ వస్త్రాలు పురాణ గాథలను డిజైన్‌ల రూపంలో చీరపై అద్దే ఈ చీరలు కళా వైభవానికి ప్రతీక. ఇదే రాష్ట్రంలోని హస్త కళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న తాంతి సిల్క్ వస్త్రాలు తేలికపాటి, గోధుమ రంగులో ఉండే ఈ చీరలు వేసవి కాలానికి చక్కటి ఎంపికగా మహిళలు భావిస్తుంటారు. ఒడిశా రాష్ట్రంలోని సంభల్పురి ఇక్కత్ సైతం సున్నితమైన చిత్తడితో, జ్యామితీ-య ఆకారాల కలయికతో ప్రసిద్ధమైన ఈ చీరలు గర్భితమైన సాంప్రదాయాన్ని చాటుతాయి. ఉత్తర దేశంలోని బెనారసీ సిల్క్ వారణాసిలో తయారయ్యే బెనారసీ చీరలు రాజసంగా, శ్రీవిభవంగా ఉంటాయి. పెళ్లిళ్లకు ఆవశ్యకమైన అగ్రగణ్య వస్త్రాలివి. ఇటువంటి అద్భుతమైన వస్త్రాలు నగరవాసులకు అందుబాటులోకి రావడం నగర పేరు ప్రతిష్టలు జాతీయస్థాయిలో ఇనుమడింప చేస్తాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నూకల మధుకర్ అన్నారు. శుక్రవారం ఈ ఎక్స్ పోను ఆయన సందర్శించి ఎక్స్పోలో ఉన్న స్టాల్స్ లో వస్త్రాలను పరిశీలించారు.

## యాదవులకు మంచి జరిగిందంటే అది కొడాలి నాని హయంలోనే

● వైసిపి యాదవ సామాజిక వర్గ నాయకులు ● కొడాలి నాని దగ్గర లబ్ధి పొందిన వ్యక్తులే ఇప్పుడు అసత్యాలు మాట్లాడుతున్నారు.. ● యాదవుల ఉన్నతికి టిడిపి ఏం చేసిందో చెప్పాలని సవాల్ చేసిన వైసిపి నాయకులు..

**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** కొడాలి నాని కోసం ప్రాణాలు అర్పిస్తాం.. యాదవ ద్రోహి అన్న వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలనీ యాదవ సామాజిక వర్గ నేతలు డిమాండ్ చేసారు. శనివారం వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి కొడాలి నానిని పరామర్శించేందుకు వచ్చిన కటారి ఈశ్వర్ కుమార్.. జడ్పీ చైర్మన్ హారికపై దాడి గురించి ప్రస్తావనకు రావడంతో యాదవ సంఘం తరపున కటారి ఖండించారు. కొడాలి నానికు వ్యక్తిగతంగా నా మద్దతు అన్న కటారి వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు. నా కుటుంబ ఓట్లు కూటమికి వేస్తామని సార్వత్రిక ఎన్నికల ముందు మీడియా ముఖంగానే కటారి చెప్పారు. అప్పుడు మేమేనా రాజకీయం చేశామా ? రాజకీయంగా, ఆర్థికంగా యాదవులకు మంచి జరిగిందంటే అది కొడాలి నాని హయంలోనే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గుడివాడ నియోజకవర్గ యాదవ నాయకులకు జిల్లా, రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చారు. బిసి, యాదవ సామాజిక వర్గాల అభ్యర్థుల గెలుపు కోసం కొడాలి నాని లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. అభియోగాలు మోపిన వారికి టీడీపీ ఏం పదవులు ఇచ్చిందో చెప్పగలరా ? నిజంగా మేము చేస్తే నిన్న ప్రెస్ మీట్ లో వారెందుకు లేరు. కొడాలి నాని, కటారి ఈశ్వర్ కుమార్ వద్ద లబ్ధి పొందిన వ్యక్తులే ఇప్పుడు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన యాదవ ఉద్యోగులపై కక్ష సాధింపు, వ్యాపారస్తులపై దాడులు జరుగుతున్నాయి. గుడివాడ నియోజకవర్గంలో పార్టీలో, రాజకీయంగా, యాదవుల ఉన్నతికి కొడాలి నాని ఏం చేసారో



సాక్ష్యాలతో సహా ప్రత్యక్షంగా నిరూపిస్తాం. ఈ సమావేశంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, జడ్పిటిసిలు గొల్ల రామకృష్ణ, కందుల దుర్గా కుమారి, సర్పంచ్ జోష్నా దేవి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యాదవ సామాజిక నాయకులు జిల్లా కార్యదర్శి కందుల నాగరాజు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోట నాగరాజు, మాజీ యూత్ అధ్యక్షుడు లోయ రాజేష్, తొమ్మిదవ వార్డు వైసిపి ఇంచార్జ్ జోగా కిషోర్, మాజీ వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, కొల్లిపర చైతన్య, కొలుసు నరేంద్ర, మండల బూత్ కమిటీ చైర్మన్ బోయిన సోమశేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మసిముక్కు ఈశ్వర్, నున్న గణేష్ బాబు, రామనపూడి సర్పంచ్ మీగడ మురళీధర్, తోట సతీష్, సిహెచ్ వీర్రాజు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కటారి శేషు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో వైభవంగా శాకంబరీ ఉత్సవాలు..

-శ్రీ శాకంబరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమీచ్చిన అమ్మవారు





**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** పట్టణంలోని ప్రముఖ దేవాలయాల్లో శాకాంబరీ ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, గౌరీ శంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం), నీలామహల్ రోడ్డులో గల శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రీ శాకంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ శాకంబరీ దేవి రూపంలో దర్శనమీచ్చిన అమ్మవారికి తెల్లవారుజాము నుండి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి ఆషాఢ సారేను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో, భక్తుల సహకారంతో ఆలయాల్లో శ్రీ శాకంబరీ దేవి ఉత్సవాలు ఘనంగా జరిగాయని దేవాదాయ శాఖ ఈవో కందుల గోపాలరావు తెలియచేశారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఆలయాల్లో శ్రీ శాకంబరీ అమ్మవారి ఉత్సవాలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాఖ మరియు ఉత్సవాలను ఆలయ ఈవో గంగు శిరీష పర్యవేక్షించారు. దేవస్థానంలో ఘనంగా ఉత్సవాలు జరగడానికి సహకరించిన భక్తులకు ఈవో శిరీష ధన్యవాదాలు తెలిపారు.

## కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షులుగా తాతినేని శ్రీరాం నియామకం

● హర్షం వ్యక్తం చేసి.. ఘనంగా సత్కరించిన గుడివాడ బిజెపి నాయకులు..



**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** శుక్రవారం కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా తాతినేని శ్రీరాం ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు నియమించడం జరిగింది. శ్రీరామ్ నియామకం పట్ల జిల్లా పార్టీ రాష్ట్ర పార్టీ నాయకులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గం నుంచి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కృష్ణాజిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు, మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, పట్టణ ఒకటవ అధ్యక్షులు కోనేటి వెంకటేష్, పట్టణ రెండవ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, గుడివాడ రూరల్ మండలం అధ్యక్షులు తేజ మాణిక్యం, సీనియర్ పార్టీ నాయకులు శీలం శంకర్రావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లీల కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని సత్కరించారు.

## తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన కీర్తిశేషులు పొట్టి శ్రీరాములు అరుదైన గౌరవం

● అమరావతిలో 6.8 ఎకరాలలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించడం హర్షణీయమన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద గుడివాడ ఆర్యవైశ్య సంఘం మరియు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వెనిగండ్ల రాము విచ్చేసి తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఆర్యవైశ్యుల త్యాగాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పేలా.. తెలుగు రాష్ట్రం కోసం ప్రాణార్పణ చేసిన అమరజీవి పొట్టి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతి లో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన వార్త అన్ని తెలియజేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని మనసులో నింపుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొత్త మురళీకృష్ణ రావు, జవ్వాది గంగరాజు, పోకూరి మోహన్రావు, బెజవాడ రాజేశ్వరరావు, తిరువీధి సుబ్బారావు, సముద్రాల వెంకన్న బాబు, కోరాళ్ళ శ్యాం, దోసపాటి హరిప్రసాద్, చలువాది మోహన్ రావు, బొగ్గవరపు తిరుపతయ్య, పరిచే వెంకటేశ్వరరావు మరియు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## అభయఆంజనేయ స్వామికి జర్నలిస్టుల పూజలు




**హనుమాన్ జంక్షన్,జూలై 18 (వార్తాప్రభ) :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు వెళుతున్న సందర్భంగా జంక్షన్ లో జర్నలిస్టులు అభయాంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే నాయకులు అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడానికి రాజశేఖర్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ జర్నలిస్టు శనివారం ఉదయం ఢిల్లీ బయలు దేరి వెళుతున్నారు. ఈ నేపద్యంలో స్వామివారి ఆశీస్సులు కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు అట్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, పల్లెపు అంకమ్మ బాబు , గోవాడ సునీల్, మలిశెట్టి సుబ్రహ్మణ్యం,ఎల్ వి ఎస్ రమేష్ బాబు,ఇంటి దేవ సహాయం, దరావత్ హరికృష్ణ , కొమ్మూరి పవన్, భాగ్యరాజు, కోట సురేష్ , వల్లూరి చక్రవర్తి, దాసరి చెంచు కృష్ణ, నల్లగంచు రామకృష్ణ, మాతంగి కిషోర్, దరావత్ రాజగోపాల్, నేమాల శ్రీధర్ , ఆకుల లక్ష్మి శ్రీను, కత్తుల రమేష్, ఎల్ వి ఎస్ రమేష్, మలిశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శివాపురం గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం



**పెనుగంచిప్రోలు,జూలై 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని శివాపురం గ్రామంలో శుక్రవారం వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి, వీధి కుక్కల దాడిలో కొంక కేతన్ సాయి కుమార్డు కొంక వేణు అను బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు,గత రెండు రోజులుగా గ్రామంలో అనేకమంది కుక్కల దాడిలో గాయపడినట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు, అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరచి,విధి కుక్కల దాడి నుండి మమ్మల్ని కాపాడాలి అని గ్రామస్థులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు...

## వర్షాలు, పిడుగుపాటులపై అప్రమత్తంగా ఉండాలి

● కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూలై 18 (వార్తాప్రభ) :** జిల్లాలో రానున్న రెండు రోజుల పాటు కూడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఈదురుగాలులు వీచే అవకాశం కూడా ఉందని, ప్రజలు అప్రమత్తతతో జాగ్రత్తగా ఉండాలని, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసే 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వర్షాలు, గాలుల సమయంలో భారీ హోర్డింగులు, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు కూడా పడే అవకాశమున్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణ, పశునష్టం, పంట నష్టం జరక్కుండా పటిష్టమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈదురు గాలుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ముందుగానే అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై నీళ్లు నిలవకుండా అదేవిధంగా ఎక్కడైనా చెట్లు పడిపోతే వెంటనే తొలగించేలా క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# డోర్ డెలివరీ ముసుగులో అదనపు బాదుడు

● గ్యాస్ సిలిండర్‌పై రూ.50 వసూలు ● ఏజెన్సీల అక్రమ సంపాదన ● పట్టించుకోని పౌరసరఫరాల శాఖ అధికారులు

**పెనుగంచిప్రోలు, జూలై 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో గ్యాస్ ఏజెన్సీల దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. గ్యాస్ కంపెనీలు నిర్ణయించిన ధరకు పాతరేస్తూ.. సిలిండర్ సరఫరా చేసే బాయ్స్‌ను అడ్డం పెట్టుకుని, దోచేస్తున్నాయన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. డోర్ డెలివరీ ముసుగులో వినియోగదారుడి నుంచి అక్రమంగా అదనపు సొమ్ము వసూలు చేస్తూ ఏజెన్సీ నిర్వాహకులు జేబులు నింపుకుంటున్నారు. వినియోగదారుడు ఎందుకివ్వాలని ప్రశ్నిస్తే.... రోడ్డుపైకి వచ్చి సిలిండర్ తీసుకెళ్లాలని డెలివరీ బాయ్స్ హుకుం జారీ చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలా నెలకు రూ. లక్షల్లో అక్రమ సంపాదనకు గ్యాస్ ఏజెన్సీలు తెరలేపాయి. ఈ దోపిడీ నిరంతర ప్రక్రియగా మారిపోయినా,సంబంధిత అధికారులు మాత్రం నెల మామూళ్లతో సరిపెట్టుకుని పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో గృహాలకు వినియోగించే గ్యాస్ కనెక్షన్లున్నాయి. ఇవి కాకుండా కమర్షియల్ (వాణిజ్య) కనెక్షన్లు ఉన్నాయి. వంట గ్యాస్ ను ప్రతి నెల 60 శాతం మందికి పైగా అంటే దాదాపు అధిక శాతం సిలిండర్లు వినియోగిస్తున్నారు.అత్యధికంగా వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల సరఫరా చేసేందుకు ప్రతినెలా గ్యాస్ సరఫరా చేయాల్సిన ఏజెన్సీల నిర్వాహకులు నిబంధనలను గాలికొదిలేశారన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వినియోగదారుడు సిలిండర్ బుక్ చేసుకున్న వెంటనే ఏజెన్సీలు ఉచిత డెలివరీ ఇవ్వాలనేది నిబంధన. ఈ నిబంధన అమలు కావటం లేదనడంలో అతిశయోక్తి లేదు. రూ.50 అదనంగా డెలివరీ బాయ్స్‌కు చెల్లిస్తేనే గుమ్మం ముందుకు సిలిండర్ వస్తుంది. లేదంటే.. వినియోగదారుడే వాహనం దగ్గరకు వెళ్లి తీసుకోవాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎవరైనా ఎందుకివ్వాలని ప్రశ్నిస్తే.. డెలివరీ బాయ్స్ నుంచి రుబాబును చవిచూడాల్సి వస్తోంది. ఇంటి గుమ్మం వరకూ సిలిండర్ తీసుకురావాలంటే రూ.50 ఇవ్వాల్సిందేనని ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన మండలంలో నెలకు సగటున సిలిండర్లు వినియోగిస్తున్నారు. అంటే డెలివరీ బాయ్స్ సిలిండర్లపై వసూలు చేసే అదనపు సొమ్ము కొట్టుకుపైగానే ఉంటోంది. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఆ సొమ్ముతో జేబులు నింపుకుంటుండగా.. వినియోగదారుడు మాత్రం నిలువు దోపిడీకి



లోనవుతున్నాడు. వాణిజ్య సిలిండర్ల డెలివరీలోనూ బాయ్స్ ద్వారా ఏజెన్సీలు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నాయన్న ఆరోపణలు లేకపోలేదు.

**నిబంధనలివీ..** నిబంధనల మేరకు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఆయా కంపెనీలు నిర్ణయించిన ధరకు సిలిండర్‌ను డెలివరీ బాయ్స్ ద్వారా వినియోగదారుడి ఇంటికి చేర్చాలి. ఇందుకోసం అదనంగా రూపాయి కూడా వినియోగదారుడి నుంచి తీసుకోకూడదు. గ్యాస్ సిలిండర్లను తరలించే వాహనం వెంట విధిగా ఎలక్ట్రానిక్ కాటా ఉండాలి. డోర్ డెలివరీ చేసే సమయంలో విధిగా తూకం వేసి, వినియోగదారుడికి సిలిండర్ ఇవ్వాలి.గ్యాస్ బండ కూ డా గ్యాస్ తక్కువ వస్తుంది అనే అనుమానం కూడ వినియోగ దారుల్లో వుంది,గ్యాస్ ఆఫీస్ నుంచి 5 కి.మీ., వరకూ ఉచితంగానే సిలిండర్‌ను సరఫరా చేయాలి. 5 నుంచి 15 కి.మీ., వరకూ రూ.20, ఆపైన రూ.30కి మించి రవాణా చార్జీలు వసూలు చేయాలన్నది నిబంధన. బిల్లులోనే ఆ మేరకు వివరాలు స్పష్టంగా ఉంటాయి. వీటన్నింటినీ ఏజెన్సీ నిర్వాహకులు తుంగలో తొక్కుతున్నారు. బిల్లుతో సంబంధం లేకుండా డెలివరీ బాయ్స్ ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారు. మండల కేంద్రానికి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం 5 కి.మీ. లోపే ఉంటోంది. అంటే ఉచితంగానే సిలిండర్లు సరఫరా చేయాలి. ఏజెన్సీ నిర్వాహకులు దూరంతో సంబంధం లేకుండా సిలిండర్‌పై ఏకంగా రూ.50 ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇదే



పరిస్థితి నెలకొన్నట్లు బాధిత వినియోగదారులు వాపోతున్నారు.

**పట్టించుకోని అధికారులు..** మెజార్టీ గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు డెలివరీ బాయ్స్ ద్వారా సిలిండర్‌పై అదనంగా రూ.50 వసూలు చేస్తున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదు. డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు తెలిసినా.. ఏ ఏజెన్సీపైనా చర్యలు తీసుకునేందుకు ముందుకు రావట్లేదు. ఇక్కడే అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డెలివరీ బాయ్స్ ద్వారా ఏజెన్సీ నిర్వాహకుల దోపిడీ సొమ్ములో కొంతవాటా సంబంధిత పర్యవేక్షణ అధికారులకు ముడుతుండటంతోనే మిన్నకుండిపోతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. మెజార్టీ ఏజెన్సీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి ఇదే ప్రధాన కారణమన్న అభిప్రాయం బాధిత వినియోగదారుల నుంచి వినిపిస్తోంది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు టోల్ ఫ్రీ నెం.1906తో సరిపెట్టుకుంటున్నారు. వినియోగదారులు మాత్రం డెలివరీ బాయ్‌కు అదనంగా డబ్బు చెల్లించకపోతే గ్యాస్ సిలిండర్ సకాలంలో సరఫరా చేయడన్న అభద్రతాభావంలో ఉన్నారు. మరి ఈ అదనపు దోపిడీని అరికట్టాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## డెంగ్యూ నివారణ మాసోత్సవం అవగాహన కార్యక్రమాలు....




**కృత్తివెన్ను,జూలై 18 (వార్తాప్రభ) :** పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె సువర్చల పర్యవేక్షణలో డెంగ్యూ నివారణ మాసోత్సవం లో భాగంగా ఈ రోజు చోరంపూడి గ్రామంలో సర్పంచ్ రేవు నాగలక్ష్మి ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలు రాకుండా అవగాహన కల్పించడం అయినది. గ్రామంలో మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడమైనది. నీరు నిల్వ లేకుండా చూడాలని, నిల్వ ఆహార పదార్థాలు తినకూడదని, ఈగలు దోమలు వాలకుండా ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, కూలర్లలో, పూల కుండీలు ,పాత టైర్లలో, వాడేసిన కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు గుడ్లు పెట్టి పెరిగి అవి కుట్టడం ద్వారా జ్వరాలు వస్తాయి కనుక అలాంటి ప్రాంతాలు లేకుండా చూడాలి అని, మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలియజేయడమైనది . ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేయవలసిందిగా తెలియజేయడమైనది. మరియు ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రై డే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో రేవు గోపాలకృష్ణ, సూపర్ సూపర్వైజర్స్ ఏడుకొండల రావు,ఎం ఏసు దాసు, ఏఎన్ఎం .ఇందిరా, ఆషా కార్యకర్తలు, స్కూలు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కృత్తివెన్ను,జూలై 18 (వార్తాప్రభ) :** నేడు శనివారం నాడు చెరుకు మిల్లీ సబ్ స్టేషన్ నందు గల 11కెవి చెరుకు మిల్లీ ఫీడర్ మెయింటినెన్స్ నిమిత్తం ఉదయం 8:00 గంటల నుండి 12:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. దీని వలన చెరుకుమిల్లీ, మునిపెడ,నీలిపూడి అడ్డపర గ్రామాల ఆక్వా రైతులు మరియు ప్రజలు గమనించి, సహకరించవలసిందిగా కోరరు అదే విధంగా లక్ష్మీపురం సబ్ స్టేషన్ నందు గల 11కెవి చందాల ఫీడర్ మెయింటెన్స్ నిమిత్తం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా నిలిపివేయబడును. దీని వలన దోమలగొంది చందాల గరి సీపూడి గ్రామాలకు అంతరాయం కలుగును. ప్రజలు సహకరించగలరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ జీ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు

## డా. కొల్లూరి కి మరో అరుదైన గౌరవం నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుకు ఎంపిక !



**పెడన,జూలై 18 (వార్తాప్రభ)** :పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు (కేసిటి) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరొక అరుదైన గౌరవం లభించింది. నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుకు డా. కొల్లూరి ఎంపికయ్యారు. డా. కొల్లూరి చేస్తున్న సమాజ సేవ ప్రజాసేవ కార్యక్రమాలను గుర్తించిన వైఎంకె అకాడమీ వ్యవస్థాపకులు గల్లా రూఫస్ పాల్ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈనెల 20న ఆదివారం విజయవాడ అజిత్ సింగ్ నగర్ శ్రీ గుజ్జు సరళ దేవి ఫంక్షన్ హాల్ నందు వైఎంకె అకాడమీ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డును డా. కొల్లూరి అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులతోపాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరి అభినందనలు తెలియజేశారు.

# బి. సి. క్రిమిలేయర్ రద్దు పరచండి

● దేశ బీసీ వర్గాలలో తరగని ఖ్యాతి పొందండి

● జాతీయ ఓబీసీ కమిషన్ చైర్మెన్ హాన్స్ రాజ్ కు జాతీయ బీసీ నేత పిన్నిక లక్ష్మి ప్రసాద్ వినతి





**విజయవాడ,జూలై 18 (వార్తాప్రభ) :** జాతీయ ఓబిసి కమిషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి గంగారం అహిర్ కి బీసీలకు ఉన్నటువంటి ప్రధాన అడ్డంకి క్రిమిలేయర్ ను తొలగించాలని హిందీ భాషలో విన్నవిస్తున్నటు వంటి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా బీసీలకు ఉన్నటువంటి ఈ క్రిమిలేరు ఇబ్బంది నుంచి జాతీయ ఓబీసీ కమిషన్ చైర్మెన్ గా బీసీల సమస్యలు విని విచారించి దానిని తక్షణమే తొలగించేలా ప్రధాన మంత్రి తో చర్చించాలని బిసి నేత పిన్నిక విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని రాష్ట్రంలోని బీసీ మంతులు పార్లమెంట్ సభ్యులు కేంద్ర స్థాయిలో తీవ్రమైనటువంటి ప్రయత్నం చేసి ఈ సమస్య నుండి బీసీలను బయటపడేయాలని పి ఎల్ పి కోరారు. సరైన అవగాహన లేని రెవెన్యూ అధికారుల కారణంగా సంపన్న శ్రేణి కిందికి రానివాళ్లను సైతం, సంపన్న శ్రేణిగా పరిగణిస్తూ ఓబీసీ రిజర్వేషన్ పొందకుండా అడ్డు అవుతుంద న్నారు. జనరల్ కేటగిరి కింద ఏ ఉద్యోగానికైనా దరఖాస్తు చేసిన పక్షంలో అన్యాయం జరుగుతున్నటువంటి పరిస్థితి లేదని, బీసీల మనోభావాలను గౌరవిస్తూ బీసీ కమిషన్ చైర్మన్ హోదాలో గంగారం హనశరాజు ఆహేర్ ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి రద్దుపరిస్తే బీసీల పాలిట దేశ చరిత్రలో హాన్స్ రాజ్ దేవుడిగా మిగిలిపోతారని పి ఎల్ పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి మరికొందరితో పాటు ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నాయకులు మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు ఈ సమావేశం నుంచి ప్రసంగించారు.

## కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టాలి-జోగి రమేష్

-జి.కొండూరులో వైసీపీ మండల విస్తృత సమావేశం



**జి.కొండూరు,జూలై 18 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టాలని మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బాబు సూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని వైసీపీ సీనియర్ నాయకులు వేములకొండ సాంబశివరావు స్వగృహంలో శుక్రవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు జడ రాంబాబు అధ్యక్షతన మండల పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది.ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జోగి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని చిలక పలుకులు పలికి, మాయమాటలు చెప్పిన నాయకులను గ్రామాలలో నిలదీయాలని అన్నారు తెదేపా ,జనసేన,బిజెపి పార్టీలు కలిసి పోటీ చేసి వక్రమార్గంలో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారన్న వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి ప్రజల పై మోయలేని భారం మోపుతున్నారని పేర్కొన్నారు. 2029 లో జరగనున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి గా మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని,మైలవరం నియోజకవర్గంలో మళ్లీ వైకాపా జెండా తిరిగి రెపరెపలాడంచాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అంతకు ముందు కూటమి ప్రభుత్వం మోసపూరితమైన హామీల గురించి పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ,జడ్పిటిసి సభ్యులు మందా జక్రధరరావు, మాజీ ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు,కేడి సి సి బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు వేముల కొండ రాంబాబు,వైస్ ఎంపీపీ సుబ్బారావు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అమ్మిన వెంటనే ఈ పోస్ లో నమోదు చేయాలి

● ఎం ఆర్ పి ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలి ● ఆధార్ కార్డు ద్వారా మత్రమే రైతులు ఎరువులు కొనుగోలు చేయాలి ● ఎరువులు బ్లాక్ మర్కెట్ లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం ● సేంద్రియ ఎరువులు, నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలి ●-జి.కొండూరులో ఎరువుల షాపును తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కావూరి చైతన్య





**జి.కొండూరు,జూలై 18 (వార్తాప్రభ) :** డీలర్లు ఎరువులను రైతులకు అమ్మిన వెంటనే ఈ-పోస్ లో నమోదు చేయాలనీ, ఆధార్ కార్డు ద్వారా మత్రమే రైతులు ఎరువులు కొనుగోలు చేసేలా చూడాలని సబ్ కలెక్టర్ కావూరి చైతన్య పేర్కొన్నారు.మండల కేంద్రమైన జి. కొండూరు గ్రామంలో శ్రీ శ్రీనివాస్ ఫెర్టిలైజర్స్ షాపుని శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎరువుల గూడంలోని ఫిజికల్ స్టాకు కి మరియు ఈపోస్ లోని స్టాకుకి వ్యత్యాసం ఉందో లేదో పరిశీలించారు.ఈ పోస్ లోని స్టాకు కు గూడంలో ఉన్న స్టాకు కు వ్యత్యాసం ఉండకూడ దని డీలర్లకు సూచించారు. రైతులకు ఎరువులు ఎం ఆర్ పి ధరకు మాత్రమే విక్రయించాలని,అధిక ధరలకు అమితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ఎరువుల కొరత చూపి వ్యాపారులు బ్లాక్ మర్కెట్ లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.స్టాకు రిజిస్టరు ను ప్రతి రోజు సక్రమంగా రాయలని వ్యాపారులకు సూచించారు.అలాగే PM - PRANAM ప్రకారం ఎరువుల వాడకం 15 శాతం తగ్గించాలని రైతుల కు సూచించారు. రైతులకు సేంద్రియ ఎరువులు, నానో యూరియా గురించి అవగాహన కల్పించాల ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంగూరి మణిందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి కె. సిహెచ్.సూరిబాబు, రెవిన్యూ సిబ్బంది,వి ఏ ఏ లు పాల్గొన్నారు.

# పలు వక్ఫ్ ఆస్తులను పరిశీలించిన అబ్దుల్ అజీజ్

-స్థిరమైన ఆదాయం పెంచే విధంగా అభివృద్ధి కి చర్యలు.

**విజయవాడ,జూలై 18 (వార్తాప్రభ) :** ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ శుక్రవారం పలు వక్ఫ్ ఆస్తులను పరిశీలించారు. ముందుగా విజయవాడ లోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల ముసాఫిర్ ఖానా ను పరిశీలించారు. అక్కడి పరిస్థితుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఆదాయం పెరిగే విధంగా తీసుకోవాల్సిన చర్యలను సూచించి తక్షణమే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామంలోని 3.21 ఎకరాల వక్ఫ్ భూమిని పరిశీలించారు. ప్రస్తుతం అందులో 1.4 ఎకరాల భూమి ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, స్థానిక ప్రాధాన్యం మరియు భవిష్యత్తు అవకాశాలు దృష్టిలో పెట్టుకొని సదరు భూమి నందు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించామని, వక్ఫ్ బోర్డ్ కు స్థిరమైన ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



వారితో పాటు వక్ఫ్ బోర్డ్ సభ్యులు అక్రమ్, సీఈవో మొహమ్మద్ అలీ, వక్ఫ్ బోర్డ్ అధికారులు, మాజీ కార్పొరేటర్ ఫతాఉల్లా ఉన్నారు.

## "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" సప్లిమెంటరీ పరీక్షలు

● ఆగస్టు 11 నుంచి 14 వరకు నాగార్జున యూనివర్సిటీ వారితో నిర్వహణ

● సి.ఆర్.మీడియా అకాడమి, చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్

**విజయవాడ, జూలై 18 (వార్తాప్రభ) :** పాత్రికేయులు, సాధారణ అభ్యర్థుల కోసం సి. ఆర్.మీడియా అకాడమి 2023-24 సంవత్సరంలో నిర్వహించిన "జర్నలిజం డిప్లొమా కోర్సు" సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తమ అభ్యర్థన మేరకు అంగీకరించిందని చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కోర్సులో నమోదై, పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించలేని అభ్యర్థులకు మాత్రమే ఈ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన నాలుగు పేపర్లకు (1. పత్రికలకు రాయడం, 2. ఎలక్ట్రానిక్ మీడియా నైపుణ్యాలు, 3. కొత్త మీడియా, 4. మీడియా చట్టాలు- నైతికాంశాలు) ఆగస్టు 11 నుంచి 14 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కాగోరే అభ్యర్థులు యూనివర్సిటీ వెబ్ సైట్ www.anu.ac.in లో ఈ నెల 20 వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 31-07-25 కాగా, రూ.100 అపరాధ రుసుముతో 02.08.25 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం యూనివర్సిటీ కల్పించిందని తెలిపారు. పరీక్ష రుసుము రూ. 1000 (వెయ్యి రూపాయలు) అభ్యర్థులు యూనివర్సిటీకి చెల్లించాల్సి వుంటుందన్నారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఏ.ఎన్ యూ ఆర్ట్స్ కాలేజ్ (డిపార్ట్మెంట్ ఆఫ్ అఫ్ హిస్టరీ) పరీక్ష కేంద్రంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188